THE ANDHRA PATRIKA, MADRAS.

శ్రీ మ ద్భ గ వ ద్గీ త
పంచము ముద్రణము వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-9-0
వ్యా ఖ్యా త
శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు
ఆంధ్ర గ్రంధమాల, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO

తె లు గు మె ఱు గు లు
గ్రం థ క ర్త
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M 1118 | సంపుటం 37, సంచిక నెం 90 వికృతి సం॥ అధికాషాఢ శు॥ పూర్ణిమ గురువారం 29-6-1950 | విడిపత్రిక వెల 1 అణా

"సమితి సభ్యులందరూ దక్షిణకొరియాకు సహాయపడాలి"

భద్రతామండలిలో అమెరికా ప్రతిపాదనకు బ్రిటన్ మద్దతు

కామన్సుసభలో అట్లీ అభిభాషణ

లండను, జూన్ 27 దక్షిణకొరియాకు సహాయం జరగాలని భద్రతామండలిలో అమెరికా ప్రతిపాదనను బ్రిటిషు ప్రతినిధి బలపరుస్తాడని నేటి సాయంకాలం పార్లమెంటులో బ్రిటిషుప్రధాని అట్లీ తెలిపాడు

ఈ ప్రకటన చేయడానికి అట్లీ హూమన్ పథకంపై జరుగుతున్న చర్చకు అడ్డు రావలసివచ్చింది దక్షిణకొరియా పట్లికు దాడిని ఎదుర్కొనడానికి అవసరమైన సహాయాన్ని ఐక్యరాజ్య సభ్యదేశాలు ఇవ్వాలని అమెరికా ప్రతిపాదించనున్నట్లు ఆయన చెప్పాడు

ఈ ప్రకటనకు కామన్సుసభలోని అన్ని పక్షాలవారు హర్షించారు

అట్లీ ఈ విధంగా అన్నాడు:

"పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదనడానికి సందేహంలేదు కాని, గత 35 ఏళ్ళ క్రూరాక్షభవాన్నిట్టి, దురాక్రమణ ఎక్కడ జరిగినా దానిని సత్వరం, సంపూర్ణంగా అణచివేస్తేనేగాని అందరికీ ముక్తి ఉందని అందరూ ఒప్పుకొంటారను కొంటాను దురాక్రమణను అణచడానికి శాంతికామక దేశాలు ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సంస్థ ఉన్నది, దానిని వినియోగించాలి

"ఉత్తర కొరియా పాలకులు దక్షిణ కొరియా రిపబ్లికు ప్రాంతంపై దాడిచేశారు ఇది బాహాటమైన దురాక్రమణ దానిని ప్రతిఘటించాలి, ఈ ఒక్క విషయాన్నీ అందరూ గుర్తిస్తారని ఆశిస్తున్నాం గుర్తించినట్లయితే భవితవ్యం గురించి ఆశ పెట్టుకోవచ్చు" కన్సర్వేటివు పక్షనాయకుడు క్లిమెంటు లేపర్‌కూడా అమెరికా ప్రతిపాదనను బలపరిచారు

దక్షిణ కొరియాపై దాడి

పర్చిలు ప్రశ్నకు సమాధానం చెబుతూ అట్లీ, కొరియాలో పెద్దఎత్తున దాడి జరిగిందనడానికి సందేహం లేదనీ, 38వ అక్షాంశ రేఖనుంచి దాడి జరిగిప్పటికీ దాడి పైన్యాల లక్ష్యం సేవూల్ అవడానికి సందేహంలేదనీ నేటి సాయంకాలం భద్రతామండలి సమావేశమవుతున్నదనీ, ఏమైనా ముఖ్యమైన ప్రకటన చేయవలసిఉంటే హూమన్ పథకంపై చర్చకు అంతరాయం కలిగించకలదనీ అన్నాడు.

సేవూల్‌లోని అమెరికనులు కామన్వెల్తుకు

రెవ పేజీ చూడుడు

యుద్ధంలో అమెరికా ప్రవేశం

సెవూల్ ప్రభుత్వరక్షణకు పోరాడమని నౌకా, వైమానిక దళాలకు ట్రూమన్ ఆదేశం

కమ్యూనిస్టు ప్రమాదానికి గురికాగల ఇతర దేశాలకు అధిక సహాయం

వాషింగ్టన్, జూన్ 27 కొరియా యుద్ధంలోకి దక్షిణ కొరియా పక్షాన అమెరికా ప్రవేశించింది అమెరికన్ నౌకా, వైమానిక బలాలు తక్షణం రంగంలోకి దూకవలసినదని అమెరికన్ సాయుధబలాల మహాసేనాని హోదాలో ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఉత్తరువు చేశాడు ఫార్మోజా ఇండోచైనా మొదలైన ఇతర కమ్యూనిస్టేతర ఆసియా దేశాల రక్షణకుకూడా ట్రూమన్ సన్నాహాలు ప్రారంభించాడు.

ఫార్మోజాపై దాడి జరక్కుండా రక్షించమని అమెరికా 7 వ నౌకాదళానికి ట్రూమన్ ఉత్తరువుచేశాడు ఇండోచైనా, ఫిలిప్పీన్సులకు ఆయుధసహాయం త్వరితపరచాలని ఆజ్ఞాపించాడు

స్వతంత్ర దేశాలను తమఅదుపులోకి తీసుకురావటానికి విద్రోహ చర్యలద్వారా మాత్రమే ప్రయత్నించే ఘట్టాన్ని కమ్యూనిస్టులు దాటినట్లూ, ఇంక ఆ లక్ష్యాన్ని సాధించటంకోసం దురాక్రమణ, యుద్ధోపాయాలను ఉపయోగించదలచినట్లూ దక్షిణ కొరియాపై దండయాత్రే స్పష్టపరుస్తున్నదని ట్రూమన్ అన్నాడు.

ఈ సందర్భంలో ట్రూమన్ చేసిన ప్రకటన ఈ కిందివిధంగా ఉన్నది

"కొరియా సరిహద్దులను రక్షించటానికీ, ఆంతరంగిక శాంతిభద్రతలను కాపాడటానికీ

8 వ పేజీ చూడుడు

ఉత్తర కొరియాపై అమెరికా విమానాల దాడి

మెక్‌ఆర్థర్ ప్రకటన

—3 వ పేజీలో

అమెరికా యుద్ధచర్యలపై మెకార్థర్ అధ్వర్యం

వాషింగ్టన్, జూన్ 27 కొరియాలో జరిగే యుద్ధనిర్వహణపై జనరల్ మెకార్థర్ సంపూర్ణ అధ్వర్యాన్ని వహించాడనీ, ఫార్మోజా రక్షణకై నియమించబడ్డ అమెరికా 7 వ నౌకాదళానికికూడా ఆధిపత్యం వహించాడనీ రక్షణ శాఖకుచెందిన ఒక ఉన్నతోద్యోగి నేడిక్కడ తెలియజేశాడు

భూతలసైన్యాలను వేటినైనా కొరియా రంగానికి పంపే ఆలోచన లేదనికూడా ఆతడు చెల్లడించాడు

అమెరికా దూరప్రాచ్య నౌకాబలంలో 18 యుద్ధనౌకలూ, ఒకటాంకర్ ఓడా, ఒక రవాణా నౌకావున్నవి. వీటిలో ఒక తేలికక్రూజరూ, 4 డెస్ట్రాయర్‌లూ జపాన్‌లో వున్నవి ఫిలిప్పీన్స్-గ్వామ్ ప్రాంతంలో వున్ననౌకాదళంలో 27 వేలటన్నుల విమానవాహకనౌకా ఒక భారీ క్రూజర్, 6 డెస్ట్రాయర్లు, 2 తైనాతీ డెస్ట్రాయర్, మూడు సబ్మెరీన్‌లు, ఒకజల విమాన కార్థానౌక, ఒకటాంకర్ ఓడా ఒక రవాణా నౌకావున్నవి.

దూరప్రాచ్య అమెరికన్ విమానబలంలో మధ్యరకం బి-29 బాంబర్ దళంఒకటీ, సాధారణఫైటర్ విమానదళాలు 5, ఉత్తమరకం

6 వ పేజీ చూడుడు

"ఉత్తర కొరియా సేనల ఉపసంహరణకు పలుకుబడి వినియోగించండి"

రష్యాకు అమెరికా సూచన

వాషింగ్టన్, జూను 27. దక్షిణకొరియాపై దాడిచేస్తున్న ఉత్తర కొరియా సేనలను ఉపసంహరించేటట్లు చేయడానికి రష్యా తనకుగల పలుకుబడిని వినియోగించాలని సూచిస్తూ రష్యాకు అమెరికా నేటిరాత్రి ఒక లేఖ పంపించింది.

"ప్రవ్దా" విమర్శ

లండన్, జూన్ 28 దక్షిణకొరియా సహాయార్థం నౌకా, సైనిక బలాలను పంపాలని ట్రూమన్ చేసిన నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ "ప్రవ్దా" సోవియటుపత్రిక, ట్రూమన్ చర్యవల్ల కొరియా ప్రజా రిపబ్లికుపైనా, చైనా ప్రజా రిపబ్లికుపైనా అమెరికా ప్రత్యక్ష దురాక్రమణ చేసిన దవుతున్న దన్నది

"యుద్ధానంతరం అంతర్జాతీయ సంబంధాలలో అధ్యక్షుడు ట్రూమను ప్రకటనకూ, చేతకూ పొంతలేదు దీనివల్ల, అమెరికా పాలకులు దురాక్రమణ సన్నాహాలు సాగించడమేకాక, ప్రత్యక్ష దురాక్రమణ చర్యలకు దిగారని రుజు వవుతున్నది అమెరికా ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయాన్ని పాటించకపోవడంలో ఐక్యరాజ్య నియమావళిని ఉల్లంఘించి, ఐక్యరాజ్యసమితి లేనట్లే ప్రవర్తించింది" అని "ప్రవ్దా" చెప్పింది

ట్రూమన్-స్టాలిన్ సమావేశం

బి ఎన్ రావు ఆలోచన

లేక్ సక్సెస్, జూన్ 27 ఈ నెల భద్రతామండలి అధ్యక్షుడుగా ఉన్న భారత ప్రతినిధి బి ఎన్ రావు నేడు భద్రతామండలిలో, ట్రూమన్ స్టాలినుల సమావేశం జరగాలని కోరుతూ ఒక తీర్మానం ప్రతిపాదించడానికి ఆలోచన చేసున్నట్లు తెలుస్తున్నది,

అమెరికా తీర్మానానికి భద్రతామండలి ఆమోదం

వోటింగ్‌లో ఈజిప్టు భారత దేశ ప్రతినిధులు పాల్గొనలేదు

లేక్ సక్సెస్, జూన్ 28. దక్షిణకొరియామీద ఉత్తరకొరియా చేసినదాడి శాంతిని భంగపరుస్తున్నదని భద్రతామండలి నేడు నిర్ణయించి, దక్షిణ కొరియాకు ఐక్యరాజ్యసమితి సభ్యులంతా తోడ్పడాలన్న అమెరికన్ తీర్మానాన్ని ఆమోదించింది.

సమావేశంలో అయిదుగురు శాశ్వతసభ్యుల్లోను ఒకరైన రష్యా ప్రతినిధి లేనేలేడు ఇండియా ఈజిప్టుల ప్రతినిధులు తమ ప్రభుత్వాల దగ్గరనుంచి ఉత్తరువులు రాలేదని చెప్పి వోటింగులో పాల్గొనలేదు యుగోస్లావియా తీర్మానాన్ని ప్రతిఘటించింది మిగిలిన 7 గురుసభ్యులు అనుకూలంగా వోటు చేశారు

భారత ప్రతినిధీ, భద్రతామండలి అధ్యక్షుడూ అయిన బి ఎన్. రావ్‌గారు మాట్లాడుతూ తాను తన ప్రభుత్వ ఉత్తరువును టెలిఫోన్ ద్వారా నైనా తెలుసుకొనటానికి ప్రయత్నించాననీ, కాని యంత్రం చెడిపోవటంవల్ల ఉత్తరువు తీసుకొనటం సాధ్యపడలేదనీ తెలియజేశారు.

కొరియాకు సైనికసహాయం చేయటానికి కావలసిన స్వేచ్ఛ నివ్వాలని అమెరికా ఇలి బుచ్చిన కోరికను ప్రాన్సు సమర్థించింది

భద్రతామండలి సమావేశం కొరియాలో అమెరికన్ నౌకా, వైమానిక బలాలు సౌకర్యం కలిగించుకోవాలని ప్రెసిడెంట్ ట్రూమన్ ఉత్తరువుచేసిన కొద్ది గంటలకే జరిగింది

పరిష్కారానికి తుదియత్నం

సమితిలో రష్యాప్రతినిధి, అమెరికా ప్రతినిధి, సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నేడొక రహస్యవిందులో పాల్గొన్నారు. సమితి సహాయకార్యదర్శి కాన్‌స్టంటిన్ జన్‌చెరికో (రష్యన్) ఈ విందును ఏర్పాటు చేశాడు. ఐక్యరాజ్యసమితిలో తూర్పు-పశ్చిమరాజ్యాలు పూర్తిగా చీలిపోకుండా నివారించటానికి జరిగిన తుది ప్రయత్నం ఇది అని తెలుస్తున్నది

ఈ విందులో బ్రిటిష్ ప్రతినిధికానీ, భారత ప్రతినిధికానీ పాల్గొనలేదు

అమెరికా తీర్మానం

సమితి సభ్యులంతా దక్షిణ కొరియాకు సాయపడటానికి భద్రతామండలి అనుమతించాలంటూ అమెరికా ఈ కింది తీర్మానాన్ని ప్రతిపాదించింది

"ఉత్తరకొరియా సేనలు కొరియా రిపబ్లిక్‌మీద జరిపిన దాడి శాంతిని భంగపరుస్తున్నదని భద్రతామండలి నిశ్చయించింది దానిమీదట ఉత్తరకొరియాకు యుద్ధచర్యలను విరమించి, 38 వ అక్షాంశ రేఖవెనకకు ఉపసంహరించు కోవలసి దని ఆజ్ఞాపించినది ఉత్తరకొరియా ఇందులో ఏ పనినీ చేయలేదనీ, అంతర్జాతీయ శాంతిభద్రతలను రక్షించటానికి తక్షణం సైనిక చర్యలు జరపటం అవసరమనీ సమితి కొరియా కమిషన్ భద్రతా మండలికి తెలియజేయటం వల్లనూ, శాంతి స్థాపనకు తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని కొరియా రిపబ్లిక్ విజ్ఞప్తిచేయటం వల్లనూ, దండయాత్రను తిరగకొట్టి శాంతిని నెలకొల్పటానికి కావలసిన సహాయాన్ని సమితి సభ్యులంతా చేయాలని సమితిసిఫారసు చేస్తున్నది"

8 వ పేజీ చూడుడు

యజమానులకూ, కార్మికులకూ, కొనుగోలుదార్లకూమధ్యసహకారభావంసాధించడమే నేడుప్రభుత్వలక్ష్యం--పరిశ్రమలమంత్రి మెహతాబ్

కలకత్తా, జూన్ 27 భారతదేశంలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం ఏ ఆశయాలు ఆధారంగా నడిచిందో, ఆ ఆశయాలే భారత ప్రభుత్వ పారిశ్రామిక విధానానికి మూలసూత్రాలు కాగలవని భారత పరిశ్రమల మంత్రి శ్రీ హరికృష్ణమెహతాబ్ జాతీయ పారిశ్రామిక సంఘంవారు సమర్పించిన సన్మానపత్రానికి ప్రత్యుత్తరం ఇస్తూ స్పష్టం చేశారు

స్వదేశీ ఉద్యమ లక్ష్యాన్నిగూర్చి మాట్లాడుతూ, యజమానులకు కార్మికులకుకొనుగోలుదార్లకు మధ్య సహకార భావాన్ని సాధించడమే ఈ ఉద్యమ వుద్దేశ్యమని, ఈసూత్రాన్నే ఇప్పటిదేశ పరిస్థితులకు అనుగుణంగా మార్చుకుంటే సరిపోతుందని శ్రీ మెహతాబ్ అన్నారు

జాతీయావసరాలను సమకూర్చే నిమిత్తం కార్మికులు కొంతత్యాగభావాన్ని అలవరుచుకోవాలని పరిశ్రమలమంత్రిఅభిప్రాయపడ్డారు అవసరమైతే స్వచ్ఛందంగా తక్కువజీతాల మీద గూడా పనిచేయడానికి వారుసిద్ధపడాలని ఆయనఅన్నారు ప్రస్తుతం దేశంలో వస్తూత్పత్తి అధికంకావలసి వుందిగనుక, కార్మికులు అందుకుగాను పడుంకట్టుకు పనిచేయాలని శ్రీ మెహతాబ్ హెచ్చరించారు

అదేవిధంగా యజమానులు కూడా త్యాగభావాన్ని పెంపొందించుకొని, లాభాలకోసం తాపత్రయపడటం మానుకోవాలని శ్రీ మెహతాబ్ పారిశ్రామికులను హెచ్చరించారు వణిక్కులు గాని, పారిశ్రామికులు గాని లాభంకన్నా దేశం ముఖ్యం అని భావించనట్లయితే అభివృద్ధి సాధ్యమౌతుందని ఆయన చెప్పారు ఇంతవరకు జరిగిందేదో జరిగింది ఇకముందునంచైనా అంతకలసి కట్టి సౌభాగ్యాభివృద్ధికోసం పనిచెయ్యండిఅని ఆయన హెచ్చరించారు

కొనుగోలుదార్లకు ఆయనఇచ్చిన సలహా ఇది స్వదేశీ వస్తువులను కొనండి జాతీయపరిశ్రమలకు తద్వారా దోహదమివ్వండి, ఇందుకోసం అవసరమైనకొంతవరకు స్వంతఅభిరుచులను కూడా చంపుకోవాలి

మలయాలో బ్రిటిష్ సేనలకు సహాయంగా ఆస్ట్రేలియా బాంబర్లు

ఆసియా ప్రమాదస్థితిపై మెంజీస్ ప్రకటన

కాన్‌బర్రా, జూన్ 27 ఆస్ట్రేలియా ప్రధానమంత్రి రాబర్ట్ జె మెంజీస్ ఈవేళ ఒక ప్రకటన చేస్తూ తమ మంత్రివర్గం కొరియాను గురించి చర్చించినదనీ, రాయల్ యుద్ధ విమానదళాన్ని ఒకదానిని మలయాకు పంపించాలని నిశ్చయించినదనీ అన్నారు అంగ్ల ప్రభుత్వంతో సంప్రదించిన తరవాతనే మంత్రివర్గం ఈ నిశ్చయానికి వచ్చిందని మెంజీస్ అన్నారు

ఈ విషయంలో మెంజీస్ ఇంకా ఇలాగ అన్నారు "కొరియా సమస్యన ప్రత్యేకించి వేరుగా చూడడానికి వీలులేదు

ఇది ఆస్ట్రేలియా భద్రతకు సంబంధించని అతిదూరసమస్య అని కూడా అనడానికి వీలులేదు దక్షిణ కొరియాపై జరిగిన దాడి కమ్యూనిజాన్ని విస్తరించాలనే ఉద్దేశంతోనే జరిగింది. కమ్యూనిస్టులే ఈ యుద్ధాన్ని ప్రోత్సహించి స్వయంగా దానిని నడిపిస్తున్నారు

కమ్యూనిస్టు చైనా తీరాలలో కూడా ఇంకా ఇల్లాంటి దాడులు జరగవచ్చును ఇండోచైనాలో ఉద్యమాన్నికూడా కమ్యూనిస్టులే నడిపిస్తున్నారు

ఇంక మలయూమాట కొంతవరకు ఆస్ట్రేలియా మలయాకు సాయం చెయ్యగలదు ఇది ఆస్ట్రేలియా బ్రిటిషు కామన్వెల్తుల రక్షణదృష్ట్యా చాలా అవసరం.

కారం నిలబెట్టడం ఆస్ట్రేలియా రక్షణకు చాలా అవసరం మలయా రక్షణ కేవలం ఇంగ్లండుకే సంబంధించినదని అనుకోడానికి వీలులేదు మలయాలోని కమ్యూనిస్టుగెరిల్లాలు ఇంగ్లండు పెత్తనాన్ని ఎంతమాత్రము సాగనివ్వడంలేదు కొరియాలో ఘటనలనుబట్టి వీరి విధానాలు మారతాయి ఈ విషయాలు చాలా ప్రమాదకరమైనవనీ, ఆసియాలో కమ్యూనిస్టు దురాక్రమణకు ఇవి ప్రత్యక్ష నిదర్శనాలనీ, దీనివల్ల ఆస్ట్రేలియాకు చాలా ప్రమాదం జరగగలదనీ ఆస్ట్రేలియా మంత్రివర్గం భావిస్తున్నది ఆస్ట్రేలియా ఇంతకు పూర్వం మలయాకు రవాణా విమానదళాన్ని పంపించింది. ఈ యుద్ధవిమానదళం దానికి సహాయంగా పనిచెయ్యగలదు"

మెంజీస్ ఏరకం యుద్ధవిమానాలను పంపిస్తున్నారో చెప్పలేదు అయితే బ్రిస్బేన్ దగ్గర లింకౌలన్ విమానదళం ఒకటి దిగి

జులై 20 లోగా ఆంధ్ర ఎన్నికలు పూర్తిచేయటానికి గోకుల్‌భాయ్‌భట్ పూనిక

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, జూన్ 28 "పంచాయతీ ఎన్నికలు జులై 20 లోగా అయిపోవాలి అట్లా జరిగేటట్లు నేను చేస్తాను మురాలకు సామరస్యం కుదిర్చేందుకే నేను చాలా భాగం నిక్కచ్చిగా వుండడ్డం మానివేస్తున్నాను అయినాకూడా వైరుధ్యాలు ప్రకోపించేటట్లయితే నాసిక్ కాంగ్రెస్ మహాసభలోగా ఎన్నికలు జరుగకపోవచ్చు" అని గోకుల్‌భాయ్ భట్‌గారు నిన్న చెన్నపట్నంనుంచి రావడంతోటే ప్రసంగిస్తూ అన్నారు

భట్‌గారు ఇక్కడికి రావడం ఇది మూడోసారి ఈసారి వీరి రాక ఆయనకు అప్పగించినపనిని నిర్వహించటంలో భాగమేననీ, క్రిందటిసారి తాము చేసిన నిర్ణయాలు ఎంతవరకూ ఆచరణలో పెట్టబడినవో ఆయన పరిశీలిస్తారనీ, ఇంకా వస్తున్న ఫిర్యాదులను పరిశీలించేందుకు ఇంకా ఒకరిద్దరినినియమించడం జరగవచ్చునని ఆయనన్నారు పోటీలుపడుతున్నవారు ఒకరిపై ఒకరు కరపత్రాలు ప్రకటించుకోవడం, మొదలైనవి చేస్తున్నారని, వీరు నిగ్రహంచూపించడం అవసరమనీ ఆయన విజ్ఞాపన చేశారు సాధ్యమైనంతవరకూ ఘర్షణలు రాకుండా చూసేందుకూ, తమకెవరు ఇష్టులో శాంతంగా తేల్చివేసే అవకాశం ఓటర్లకే ఇచ్చేందుకూ తాము ముఖ్యమైన టెక్నికల్ అభ్యంతరాలను చాలా వాటిని త్రోసివేసి, కొందరి అభ్యర్థిత్వాలను నిలిపివట్లు కూడా ఆయనన్నారు

తమ నిర్ణయాలను అమలులో పెట్టేవిషయంలో కాంగ్రెసు అధ్యక్షుని నిలుపుదల ఉత్తరవు విషయమై చర్చించడానికి భట్ సుముఖత చూపలేదు అయితే అధ్యక్షుడుఅట్టిఉత్తర్వుచేయవచ్చుననీ,ఆయన అభిమతాన్ని ప్రశ్నించేహక్కు ఎవరికీ లేదనీ భట్ అన్నారు.

ఇన్నితగాదాలు ఇంకెక్కడుంటాయి, ఇదేమాఘనతఅని ఆంధ్రప్రాంతం గర్వించడానికి అవకాశంలేదనీ, చాలారాష్ట్రాలలో ఈ తగాదాలువున్నాయనీ, తమ రాజస్థాన్‌లోకూడా

కొరియాకు సైనికసహాయం చేయటానికి కావలసిన స్వేచ్ఛ నివ్వాలని అమెరికా ఇలి బుచ్చిన కోరికను ప్రాన్సు సమర్థించింది

భద్రతామండలి సమావేశం కొరియాలో అమెరికన్ నౌకా, వైమానిక బలాలు సౌకర్యం కలిగించుకోవాలని ప్రెసిడెంట్ ట్రూమన్ ఉత్తరువుచేసిన కొద్ది గంటలకే జరిగింది

ప్రతి ఆంధ్రుడు తప్పక చదువ వలసిన గ్రంథరాజము—
శ్రీ శివపురాణము
(ఆంధ్ర పద్య గ్రంథము)
రచయిత త్రిమ్మశ్రీ ముదిగొండ నాగమీరయ్య శాస్త్రిగారు
పరిష్కర్త తపోధన త్రిమ్మశ్రీ వెళ్లపల్లి వెంకట శాస్త్రిగారు
పీఠికకర్త కవిసామ్రాట్ త్రిమ్మశ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు
11 ఫుల్‌పేజీ రాయల్ పేజీ సుమారు 800 పుటలు రూ. 10/-
శ్రీరామా బుక్‌డిపో

గంటల పంచాంగం

వికృతి సం॥ అధికాషాఢ శు॥ పూర్ణిమ
1950 సం॥ జూన్ 29 గురువారం

గు॥ పూర్ణిమ రా 1 28 మూ రా 11-50 వర్జ్యం ప 9 25 ల 10-51 గు

బు॥ ప్రథమ జూన్ 30 శుక్రవారం

శు॥ పాడ్యమి రా 10 34 పూషా రా 9-44 వ ప 8-35 ల 10-8 శు

ఆంధ్రపత్రిక

వికృతి సం॥ అధికాషాఢ శు॥ పూర్ణిమ
గురువారం

అమెరికా ప్రవేశము

—(o)—

ఉత్తరకొరియా ప్రారంభించిన దండయాత్రను ప్రతిఘటించుటలో దక్షిణకొరియాకు ఐక్యరాజ్యసమితి సభ్యులు అవసరమైన సహాయము చేయుటకు అనుమతింపవలసినదిగ అమెరికా భద్రతామండలిని అర్థించుటతో కొరియాయుద్ధము ఇతర ప్రాంతములకు వ్యాపించు ప్రమాదము ఏర్పడినది అమెరికా అభ్యర్థనపై భద్రతామండలి ఎట్టి నిర్ణయమునకు రాకపూర్వమే సింగ్మన్‌రీ ప్రభుత్వమును సంరక్షించుటకు కొరియా యుద్ధమున పాల్గొనవలసినదిగ అమెరికా అధ్యక్షుడు తన నౌకా, వైమానికదళములకు ఉత్తరువు చేసెను కమ్యూనిస్టు ప్రమాదమునకు గురికానున్న ఇతర ఆసియా రాజ్యములకు అధిక ఆయుధ, సైనిక సహాయము చేయుటకును ట్రూమన్ తీర్మానించుకొనెను ఈ సంఘటనలను బట్టి అమెరికా కొరియా యుద్ధమున ప్రత్యక్షముగ పాల్గొనుచున్నదని, అవసరమైన రష్యాతో యుద్ధమునకు కూడ సన్నద్ధమగుచున్నదని స్పష్టమైనది

ఇంతవరకు ఉత్తరకొరియా పక్షమున రష్యా ప్రత్యక్షముగ యుద్ధము చేయుటలేదు ఉత్తరకొరియా క్రెమ్లిన్ ప్రోత్సాహము, ఆయుధ సహాయము, సైనికసహాయ వాగ్దానము లేక, దక్షిణ కొరియాపై ఆకస్మికముగ దండయాత్ర ప్రారంభించుట అనంభవము చైనా కమ్యూనిస్టులకంటె కొరియా కమ్యూనిస్టులు ప్రతి స్వల్పవిషయమునకును మాస్కోపై ఆధారపడి యుండుటన్నందున సోవియట్ రష్యా సమ్మతి, ప్రోద్బలము లేక వారు ఈ దండయాత్రను ప్రారంభించియుండరు అయినను రష్యా కొరియాయుద్ధమును నిర్వహించుచున్నదనిగాని, నడుపుచున్నదనిగాని చెప్పుటకు ఎట్టి ఆధారములును లేవు రష్యా అమెరికాల విధానములందు గల ముఖ్యమైన వ్యత్యాసమిదియే కనుక నేప్రచ్ఛన్న యుద్ధమునందు రష్యాదే పైచెయ్యిగ నుండుట సంభవించినది

సర్వసేనాని ట్రూమన్ ఆదేశముల ననుసరించి అమెరికా నౌకా, వైమానికదళాలు కొరియా యుద్ధములో పాల్గొన్నప్పటికిని రష్యా బాహాటముగ కొరియా యుద్ధమున పాల్గొనక పోవచ్చును ట్రూమన్ వలె స్టాలిన్ తన సేనలకు అట్టి ఆదేశమును బహిరంగముగ నివ్వకపోవచ్చును అయినను రష్యను విమానములు, టాంకులు కొరియా యుద్ధరంగమున విశేషముగ కన్పింపవచ్చును రష్యాలో శిక్షణ పొందిన ఉత్తర కొరియన్లు వీటిని నడుపుచుండవచ్చును ఇందువల్ల అమెరికా కొరియాయుద్ధమునందు కక్షదారగుట రష్యా ప్రచ్ఛన్నముగ యుద్ధమును నిర్వహించుచు అమెరికాపై ఆరోపణలు చేయగలస్థితిలో నుండుట జరుగుచున్నది రష్యాకు 1936 నుండియు ఇట్టి ప్రచ్ఛన్న యుద్ధములందు విశేష అనుభవముగలదు అమెరికా, ఇతర ప్రజాస్వామికములు ఇట్టి అంతర్యుద్ధములందు ఎప్పుడు కల్పించుకున్నను ఫలితము ప్రతికూలముగనె యుంటున్నది ఒక్క స్పెయిన్‌లోతప్ప రష్యా మరెక్కడను పరాజయము పొందలేదు గ్రీసునందు అమెరికా పొందిన విజయము కూడ తాత్కాలికమైనదనే భావింపవలసియున్నది

అమెరికా అభిప్రాయ పడుచున్నట్లు కొరియాయుద్ధము ఆగ్నేయాసియాయందలి ఇతర దేశములకు వ్యాపించునా? లేక రష్యా ఆశించుచున్నట్లు మధ్యప్రాచ్య, మధ్య యూరప్‌లకు వ్యాపించునా? యన్నది అమెరికా తీర్మానముపై భద్రతామండలి చేయు నిర్ణయముపై హెచ్చుగ ఆధారపడియుండును భద్రతామండలి అమెరికా ప్రతిపాదనను ఆమోదించి సమితిలో సభ్యత్వముగల రాజ్యములన్నియు దక్షిణ కొరియాకు సహాయము చేయవలెనని ఆదేశించుటవలన యుద్ధజ్వాలలు ఇతర ప్రాంతములకును వ్యాపించు ప్రమాదమేర్పడినది స్పెయిన్ అంతర్యుద్ధములో జర్మనీ, ఇటలీ, రష్యాలవలెగాక, కొరియా అంతర్యుద్ధమునందు అమెరికా తన సంకల్పమును ప్రపంచమునకు వెల్లడించి మరీ కొరియా అంతర్యుద్ధమున ప్రవేశించెను రష్యామాత్రము అప్పటికి, ఇప్పటికి ఒకేవిధానమును అనుసరించుచున్నది

1939 కి పూర్వము బ్రిటన్, ఫ్రాన్సులు యూరపు, ఆసియాలందు ప్రతీపశక్తులను బలపరిచినట్లే, నేడు అమెరికా అటు యూరపునందును, ఇటు ఆసియాయందును ప్రజాస్వామ్యముపేరిట ప్రతీఘాతశక్తులను బలపరచుచు, ప్రతీప్రభుత్వములకు సహాయము చేయుచుండెను అందువలననే 1939 కి పూర్వము బ్రిటన్, ఫ్రాన్సుల విధానము విఫలమైద్వితీయ సంగ్రామమునకు దారి తీసినట్లే, నేడు అమెరికా విధానము విఫలమై తృతీయ ప్రపంచసంగ్రామమునకు కారణభూత మగుచున్నది

చైనాలో చాంగ్‌కైషేక్ ప్రభుత్వము, కొరియాలో సింగ్మన్ రీప్రభుత్వము అవినీతికి ఆలవాలమై, సామాన్య ప్రజల అభివృద్ధిని నిరోధించుచుండినని అమెరికాఅధికారులు గ్రహింపకపోలేదు చైనాలో చాంగ్‌కైషేక్ ప్రభుత్వమును సంస్కరించుటకు, కమ్యూనిస్టు కుమింటాంగ్ పక్షములకు రాజీచేయుటకు అమెరికా ప్రయత్నించెను అట్టి ప్రయత్నముల ద్వారా చాంగ్‌కైషేక్ ప్రభుత్వ అక్రమములను ప్రపంచమున కెరుకపరచెను అదేవిధముగ దక్షిణ కొరియాయందును ప్రవర్తించెను సింగ్మన్ రీ ప్రభుత్వము కొరియా ప్రజల పురోభివృద్ధికి కృషిచేయుట లేదని ప్రకటించెను ఆ ప్రభుత్వమును సంస్కరించుటకు ప్రయత్నించి విఫలమయ్యెను చైనాలోవలెనే కొరియాలోనూ తుదకు ఆప్రభుత్వములను రక్షించుటకే యుద్ధమునకు దిగెను అందువలననే అమెరికా విధానము సర్వజననమ్మతము కాకుండెను చైనాలో చేసిన తప్పులను సవరించుకొనియైనను కొరియా ప్రజలకు యథార్థమైన ప్రజాప్రభుత్వమును స్థాపించెదమని వాగ్దానము చేసి అందుకు ఉత్తరకొరియాపై యుద్ధమునకు దిగియుండినన అమెరికాకు కొరియనుప్రజల సంపూర్ణ సహకారము లభించియుండెడిది ఇతర ఆసియారాజ్యములు అమెరికా విధానమును బలపరచుటకు వీలయ్యెడిది

ఉత్తర కొరియాకు విజయమును సాధించి రష్యాస్థాపించనున్న కమ్యూనిస్టు పోలీసు రాజ్యమునుగాని, దక్షిణ కొరియాను కాపాడి అమెరికా నెలకొల్ప బూనుకొన్న, "ఫాసిస్టు" పోలీసు రాజ్యమునుగాని కొరియనులు వాంఛించుట లేదు అమెరికా అధ్యక్షుడు కొరియా రంగమునకు అమెరికన్ సేనలను పంపుటకుముందు, యుద్ధానంతరము కొరియా అంతట యథార్థమైనప్రజాస్వామిక ప్రభుత్వమును నెలకొల్పుదుమని హామీ నిచ్చియుండిన అమెరికాప్రమేయమును సమర్థింపవీలయ్యెడిది లట్లు చేయనందున అమెరికా, రష్యాలు రెండును కొరియా యుద్ధమునకు సంబంధించినంతవరకు సమానసేరస్థులుగనే యుంటున్నారు కనుకనే భారతదేశమువంటి ప్రజాస్వామికములు కొరియా అంతర్యుద్ధ విషయమున ఎటు చేరక ఉండవలసివచ్చును

డార్జిలింగ్‌లో మరియొక భూపాతం

24 గంటలు నిరంతరంగా వాన

కలకత్తా జూన్ 27 ఇప్పుడు మరమ్మతులోనున్న కార్టురోడులో కొంతభాగమునందు కొత్తగా భూపాతం జరిగినది జూన్ 27 తేదీ అర్ధరాత్రితో సంతమగు 24 గంటలలో ఎండ తేగకుండా కుంభవృష్టి కురియుటచేత ఈ భూపాతము జరిగినది టస్టావ్యాలీ రోడ్డులో గూడ స్వల్పభూపాతములు కొన్ని జరిగినవి ఎవ్వరూ మరణించినట్లు తెలియ లేదు

డార్జిలింగ్ పట్టణములో దాదాపు అన్ని ప్రాంతముల యందును విద్యుచ్ఛక్తి సరఫరా నీటి సరఫరా పునరుద్ధరించ బడినదని డార్జిలింగ్ నుండి వచ్చిన కట్టకడపటివార్త తెలుపుచున్నది

భూపాతములలో 100 మంది మరణము

కలకత్తా, జూన్ 27 డార్జిలింగ్ జిల్లాలో కొత్తగా నెవ్వరు మరణించినట్లు తెలియ లేదని నేటి పశ్చిమ బెంగాలు ప్రభుత్వ పత్రికా ప్రకటన తెలిపెను 100 మంది మరణించిరనీ, 50 మంది గాయపడిరని ప్రభుత్వము వారు యిదివరలో ప్రకటించి యుండిరి 100 యిండ్లు పడిపోయెను లేదా చెడిపోయెనని యిప్పుడు సరఫరాకు యేర్పాట్లు జరిగినవని ప్రకటన తెలుపుచున్నది.

స్వామిసహజానంద్' బాబు నారాయణ ప్రసాద్ సిన్హా

మరణమునకు రాజేన్‌బాబు సంతాపము

న్యూఢిల్లీ, జూన్ 27 బాబూ నారాయణప్రసాద్ సిన్హా, స్వామిసహజానంద సరస్వతీగారల మరణమునకు సంతాపము తెలుపు ప్రకటన నొకదానిని భారతరిపబ్లిక్ అధ్యక్షులగు డా॥ రాజేంద్రప్రసాద్ గారు నేడు గావించియున్నారు బాబునారాయణప్రసాద్ గారు పెద్ద మనిషియని, ప్రజలకు శాశ్వతలాభము చేకూర్చిన ఉత్తమ నిర్మాణ కార్యక్రమమును ఆయన పాగించెనని అధ్యక్షుడు చెప్పుచున్నారు చిరకాలమునుండి పరాయ నిరాకరణసమయమునుండి కాంగ్రెసుకుఆయన చేసిన సేవను కేంద్రశాసన సభలోను, రాష్ట్రీయ శాసన సభలోను అధ్యక్షుడు కొనియాడుచున్నారు వీనితో బాటు నారాయణ ప్రసాదుగారు తన గ్రామముచుట్టుప్రక్కల సహకార కృషిని ప్రవేశపెట్టెనని అది జయప్రదమయ్యెనను భావము తనకు కలిగెనని చెప్పుచున్నారు తనకు విశ్వాసపాత్రుడగు దేశసేవకుని మరణముతనకు అపరిమిత దుఃఖము కలిగించెననుచున్నారు

స్వామి సహజానందసరస్వతి బీహారులో జనసామాన్యమును, ముఖ్యముగా కార్మికులను ప్రబోధించెనని, యిప్పుడు వారిలో కనబడుచున్న ప్రబుద్ధతకు చాలవరకు ఆయన కారణమని అధ్యక్షుడు చెప్పుచున్నాడు ఎల్లప్పుడు ఆయనతో ఏకీభవించుట సాధ్యము కానప్పటికి, విధివిరామము లేకుండా పనిచేయు ఆతని శక్తి, సంఘటన శక్తి తాను చేపట్టిన పనిని కొనసాగించు దీక్ష ప్రశంసనీయములనుచున్నారు స్వామిజీ మరణమువల్ల ప్రజాహిత జీవనములో కలిగిన లోటు చాలాకాలమువరకు భర్తీకానదనుచున్నారు స్వామిసహజానందసరస్వతి చిరకాలమునుండి నిర్మాణ కార్యక్రమమును కొనసాగించుచుండెనని రాష్ట్రముపై నూలుతీయు పరిశ్రమ పునరుద్ధరణకు స్వామిజీ అత్యంతము తోడ్పడెనని అధ్యక్షుడా॥ రాజేంద్రప్రసాద్ గారు చెప్పుచున్నారు

స్వామి సహజానంద సరస్వతి అంత్యక్రియలు

పాట్నా జూన్ 27: సహజానంద సరస్వతీ స్వాముల వారి కళేబరమును నేటి సాయంకాలము పాట్నాకు 18 మైళ్ల దూరమున నున్న సీతారాం ఆశ్రమ ఆవరణలో, ఆయన నివసించుచుండిన గదికి రెండురుగా సమాధిచేసిరి దూర ప్రదేశములనుండి గూడ రయితులు బహుసంఖ్యాకులుగా అద్భుత సమావేశమై కుంభవృష్టిలో రెండుగంటల పైగా అద్భుతనిలచి యుండి స్వామీజీకి తమ జోహారు లర్పించిరి

స్వామీజీ అంత్యక్రియలకు హాజరగుటకు గాను బీహారు ముఖ్యమంత్రి డా॥ శ్రీకృష్ణ సిన్హా రెవిన్యూమంత్రి కృష్ణవల్లభ సాహాయగారలు రాంచినుండి విమానములో వచ్చిరి కాంగ్రెస్ ప్రముఖులు, సోషలిస్టులు ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు స్వామీజీ అంత్యక్రియలకు హాజరైరి

విండ్సర్ ఆత్మకథ: 32

రాజ్యపరిత్యాగముచేసి దేశంవదలి పోతూ బ్రిటిష్ ప్రజలకు విండ్సర్ సందేశం

"రాజకీయాలు ప్రేమను లొంగదీయడానికి ప్రయత్నించినవి; ఆఖరికి ప్రేమే జయించింది"

ఈఈసందర్భంలో నేను యిచ్చిన సందేశపాఠం ఇది -

ఈజీవితంలో నేను అని నా స్వంత మాటలను మాట్లాడగల భాగ్యం ఇవ్వాళ్ళటికి లభించింది ఇదివరకుగూడా మీకు తెలియకుండా ఏవిషయాన్నైనా దాచాయాలన్న ఉద్దేశం నాకు లేదు గాని, రాజ్యాంగం విధించిన నియమాలవల్ల అట్లా చేసేందుకు వీలు లేకపోయింది

రాజుగా, చక్రవర్తిగా నిర్వహించవలసిన అంతి బాధ్యతల నిర్వర్తించి ఇంకా కొన్ని గంటలుగూడా కాలేదు ఇప్పుడు నేను రాజును గాదు నా తమ్ముడు రాజైనాడు అతనిపట్ల నేను వినయవిశ్వాసాలను ప్రకటించడం ఇప్పుడు నా ప్రథమ కర్తవ్యం

నేను ఏకారణాలవల్ల ఈ సింహాసనాన్ని త్యజించవలసివచ్చిందో మీకందరికి తెలిసిన విషయమే ఇప్పుడు ఈ సింహాసనాన్ని వదులుకొన్నానని, 25 ఏండ్లుగా, కొంత కాలం వేల్సు యువరాజుగాను, కొంత కాలం రాజుగాను, చక్రవర్తిగాను పనిచేసిన, ఈ బ్రిటన్‌ను, అంతకన్నా విశాలమైన సామ్రాజ్యాన్ని మరిచి పోదలచు కొన్నానని మీరు భావించ వద్దు

తగినస్త్రీ సహాయంలేక రాజరిక బాధ్యతను నిర్వహింపలేను

కాని నాకు తగిన స్త్రీ యొక్క సహచర్యం లేకుండా ఈ రాజ్యభారాన్ని వహించడం రాచరిక పు బాధ్యతలను నిర్వహించడం నాకు తలకుమించిన పనిగా కన్పించినందువల్లనే నేను ఇట్లా చేయవలసివచ్చిందని మీకు విన్నవించుకుంటున్నాను అదీకాక ఇప్పుడు నేనీ నిర్ణయానికి రావడంలో ఒకళ్ళ ప్రమేయంలేదని, నాకు నేనై చేసుకున్న నిర్ణయమే ఇది అని గూడా ఈ సందర్భంలో స్పష్టపరచదలచుకొన్నాను

ఇట్టి నిర్ణయం నాకునేనై చేసుకోవలసిందేగాని ఇంకొకళ్లు చెప్పవలసింది, నేను అనుసరించవలసింది కాగు ఇందులో ఇంకో వ్యక్తి వుందనిమీరంతా భావిస్తున్నారే, ఆవ్యక్తినాకు ప్రాణప్రదురాలైనా, ఈవిషయంలో ఏమీ జోక్యం పెట్టుకోలేదు పైగా చివరిదాకా నన్ను రాజ్య పరిత్యాగం చేయవద్దని వాదిస్తూనేవుంది అందుకోసం అవసరమైతే, నన్ను తాను వదులుకోడానికి గూడా సిద్ధురాలైంది

ఇకపోతే, నేనీ నిర్ణయానికి ఎందుకు వచ్చానంటే ఇందువల్ల ముందుముందు కుదిరి జరగగలదని ఆశించేగాని, మరో ఇతర ఉద్దేశంతోగాదు ఒకరకంగా ఆలోచిస్తే, ఈ నిర్ణయంలో ఎంతోకష్టమైనట్లు కనిపిస్తుంది గాని, నాతమ్ముడు నా అనంతరం రాజుకాగలడన్న భావాన్ని వేళం ఈ కష్టం యొక్క తీవ్రతను సగానికి సగంగా తగ్గించివేసింది ఈజ్యంయొక్క వ్యవహారాలన్నీ అతనికి బాగా తెలుసు పైగా అతనిలో ఎన్నో మంచి లక్షణాలువున్నాయి. అదీకాక నాకు రాజ్యం వదులుకుంటేనేగాని లభ్యంకాని అదృష్టం అతనికి లభించింది తగిన భార్యచక్కని కుటుంబం-మీఅందరిలాగానే అతడుకూడా చీకుచింతలేకుండావున్నాడు ఇన్నికారణాలవల్ల అతడు నా అనంతరం రాజరికానికి ఎట్టిలోపం వాటిల్లకుండా పాలించగలడన్న నమ్మకం నాకు వున్నది అందువల్లనే ఈ రాజ్యభారాన్ని వదులుకోవడం నాకంత కష్టమనిపించలేదు

ఈ కష్టసమయం అంతటిలోనూ, మా ముందు జరగబోతున్నది ఏమీ నాకు అమ్మగారేమి మాకుటుంబంలోని ఇంకా ఇతరులేమి నన్ను బాగా ఆదుకున్నారు మంత్రులు, అంగులోనూ ముఖ్యంగా ప్రధాన మంత్రి బాల్డ్విన్ నాపట్ల ఎంతో ఉదారంగా ప్రవర్తించారు

నేను మానాయనగారిచేతుల్లో పెరిగాను రాజ్యాంగ సంప్రదాయ విహితములైన మార్గాలలో ఆయన నన్ను పెంచారు అట్టి తరి ఇటువంటి అల్పవిషయాలను సమస్యలు ఏర్పడేటట్లు చూడటం నాకు ఎంతమాత్రం అభిమతం కాదు

నేను వేల్సు యువరాజుగా వున్నప్పుడేమి అనంతరం రాజునైన తరువాత నేనేమి, ప్రజలలో అన్నివర్గాలవారు నాపట్ల అత్యంతము ఉదారంగా ప్రవర్తించారు అందుకు వారికి నేను ఎప్పుడూ కృతజ్ఞుణ్ణే

ఎక్కడఉన్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మాత్రం విస్మరించను

ఇంతటితో నా ప్రజాజీవితం అంతమైపోయింది నాతలమీదవున్న ఈ బరువును నేను వదుల్చుకున్నాను తిరిగి దేశం ఎప్పుడు వస్తానో నాకే తెలియదు నేను ఎక్కడ వుంటే మాత్రం ఏమి? ఈ బ్రిటిష్‌జాతిని, బ్రిటిష్‌సామ్రాజ్యాన్ని విస్మరించి మాత్రం వుండను ఎప్పుడన్నాము అందు ఈ జాతికి, ఈ సామ్రాజ్యానికి నా సేవ అవసరమని రాజుగారు భావించేటట్లయితే,

విండ్సర్ ఆత్మకథ

ఈ వ్యాసావళి సర్వస్వామ్య సంకలితము పూర్తిగగాని, కొన్నిభాగములనుగాని పునర్ముద్రింప వీలులేదు 'లెన్సు'తో జరిగిన ప్రత్యేకఏర్పాటుద్వారా లెనుగున ఈ వ్యాసావళిని ఆంధ్ర పత్రిక ప్రచురించుచున్నది

ఆయన ఆజ్ఞకు బద్ధుడనై, అటువంటి సేవాధర్మాన్ని నిర్వహించడానికి నేను ఎప్పుడూ సంసిద్ధుడనే

ఇక ఇప్పటి నుంచి మనం కొత్తరాజును సేవించవలసి వుంది ఆయనకు, ఆయన ప్రజలరయిన మీకు స్వస్తిక్లగానని నేను ఆశిస్తున్నాను భగవంతుడు రాజును సంరక్షించునుగాక '

రాయల్ లాడ్జ్‌లో మావాళ్ళందరు గూడా ఈ నా సందేశాన్ని విన్నారు నేను గూడా ఇక్కడనుంచి సరాసరి అక్కడకే పోయాను అదివరకు నేనేదో చెబుతా ననుకున్న మా వాళ్ళందరుకు మనస్సులు కాంతించిన చాయలు నాకు కన్పించాయి నేను విండ్సర్ కోట నుంచి-తిరిగి రాయల్ లాడ్జికి వచ్చేదాకా మా అమ్మ అక్కడేవుంది నేనువచ్చిన తరువాత మరికొంతసేపువుండి, మేరీతో గూడా తన నివాసానికి వెళ్ళిపోయింది

సింహాసనాన్ని వదలిపోతున్న అన్నకు తమ్ముల వీడ్కోలు

నేను మరికొంత సేపు వున్నాను నా తమ్ముళ్ళంతా గూడా వున్నారు. వాల్టర్ మాంక్టన్ గూడా వున్నాడు. మేమంతా కలిసి కొంతసేపు పర్దాగా గడిపాం ఆ తరువాత ఆ మంత్రణ పానీయాదికాలు పుచ్చుకొని, మాంక్టన్ బంటరా పోర్ట్స్ మౌతకు నేను బయలుదేరాను సింహద్వారం దాకా సాగనంపడానికి నా తమ్ముళ్లును మాతోగూడ వచ్చారు. పూర్వం రాజుగా వుండగా ఏ సందర్భంలోనో, ఏ బాల్‌మోరల్‌లోనో, లేక మరెక్కడికో నేను పోతున్నప్పుడుల్లా ఇట్లాగే సాగనంపే వారు, అది వారికి అలవాటై పోయింది ఇవ్వాళ్ళ గూడా ఈ సాగనంపటం అట్లాగే వుంది

పూర్వం, నెక్కడికి పోతున్నా ఇదే విధంగా సింహద్వారం దాకా వచ్చి రాజగౌరవోచితంగా అంతరాలలు పంపేవారు ఇవ్వాళ్ల నేను రాజునుకాదు చెర్రీ రాజైనాడు. నేను చెర్రీపట్ల అటువంటి రాజగౌరవాదికాలు పడిపి, మర్యాదా పురస్సరంగా తలవంచాను జార్జికి ఇట్లా నేను తలవంచడం కష్టమనిపించి ఇది జరగరానిది అట్లా జరిగేందుకు వీలులేదు' అని గట్టిగా అరిచాడు కాని లాభంఏమిటి? నేను తలవంచడం జరిగిపోయింది

ఇవ్వన్నీ జరిగి నేను వాల్టర్ మాక్టన్ రాయల్ లాడ్జిని వదిలేటప్పటికి రాత్రి 12 గంటలు దాటిపోయింది నాకోసం ఇంగ్లీషు ఛానల్‌లో ఒక ఓడ అప్పటికే సర్వసజ్జితమై సిద్ధంగావుంది. మేము కారును వేగంగా నడుపుకుంటూ పోయాం

గమ్యస్థానం తెలియని ప్రయాణం

రాయల్ లాడ్జి వదిలి కారులో కాలుపెట్టే వరకు నాకు తగినంత స్పష్టంగా అవగతం కాలేదు నేను ఎక్కడికి పోవాలో నాకే తెలియదు ఇంగులో వున్న కష్టసుఖాలను తెలుసుకోకుండా జూరిచ్‌లో ఒక హోటల్లో విడిదికి కొన్నిగదులుగూడా మాట్లాడించి వున్నాను ఈ హోటలు చాలా బాగుంటుందని కొంతమంది స్నేహితులు సిఫార్సు చేశారు బయలుదేరబోయేముందు వాలిస్‌ను ఫోనుమీద పిలిచి ఈ సంతి అంతా ఆమెకు తెలియజెప్పాను ఇటువంటి ఏర్పాట్లలోవున్న అసంబద్ధతను మొట్టమొదటగా ఆమెయే గుర్తించింది నా విషయమై జరిగిన తంతు అంతా విస్తృత ప్రచారానికి లోనుగాకుండా వుండటానికే గదా నేను దేశాన్ని విడిచిపోతున్నది! అటువంటి సందర్భంలో ఇటువంటి హోటల్లో దిగడం ఏమంత లాభం? ఈ విషయాన్ని ఆమె నా దృష్టికి తెచ్చింది మరో విషయాన్నిగూడా ఆమె ఈ సందర్భంలో నాకు తెలియజెప్పింది మేము రాయల్ లాడ్జిలో వుండిగానే, ఆమె మాంక్టన్‌ను ఫోనుమీద పిలిచి, నాకు ఆమెకుగూడా స్నేహితులైన యూజీన్ దంపతులు వియన్నా సమీపంలో వున్న ఒక కోటను నాకు విడిదికిగాను ఇవ్వడానికి అంగీకరించినట్లు తెలియజెప్పింది, ఈ విధంగా నేను ఎక్కడ వుండాలనే సమస్య తీరిపోయింది నేను వాలిస్‌ను వివాహం చేసుకొనేటంతవరకు కాంతంగా కాలంగడిపే సావకాశంకూడా లభించి, నేను అనధికారికంగా విప్రయోగదుఃఖం కొంతమేరకు పర్దుబాటు అయింది

తమప్రేమ ప్రపంచమన్ననలను పొందినందుకు విండ్సర్ దంపతుల సంతృప్తి

మేము బయలుదేరిన రాత్రి శైత్య వాయువులు బాగా వీచాయన్నమాటేగాని, మంచుమాత్రం దట్టంగా పట్టలేదు కారులో పోతూ నేను, మాంక్టనూ చాలావిషయాలు మాట్లాడుకున్నాం దాదాపు ఒకగంటసేపు మా యీ ప్రయాణం సాగింది 1936 డిసెంబరు 12 బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు హెచ్ ఎం ఎస్ ఫ్యూరీ అనే నౌకలో నేను పోర్ట్స్‌మౌత్ హార్బర్‌లో బయలుదేరి బ్రిటన్‌ను వదలి ఎటకేసి ప్రయాణం సాగించాను ఓడ ముందుకు పోతూవున్నకొద్దీ బ్రిటిష్‌తీరం వెనక్కు జరిగిపోతూవుంది బ్రిటిష్ సింహాసనాన్ని వదులుకోవడమే కష్టమైన విషయంగా తోచింది ఇప్పుడు బ్రిటన్‌ను వదిలివెళ్ళడం అంతకంటే కష్టంగా కనబడుతున్నది కాని ఆ సింహాసనాన్ని వదులుకోకుండుటకు నేను కాదు ఇప్పుడు ఆ భావంలేదు ఇప్పుడు నేను స్వతంత్రుణ్ణి ఇందులో ఇంకోవిశేషం గూడా వుంది రాజకీయాలువచ్చి అడ్డుపడే వ్యక్తి విషయమైన ప్రేమను లొంగతీద్దామని చూచాయి వాటికి నేను రణరంగానికైనా పోయాను ఆఖరికి ప్రేమే జయించింది. అందుకోసం నేను సింహాసనాన్ని వదులుకొన్నప్పటికి, ఆమాప్రేమ పవిత్రమై, కాలంగడిచినకొద్దీ బలపడుతూ, ప్రపంచం మన్ననల పొందినందువల్ల నేను ఇప్పుడు సంపూర్ణమైన సంతృప్తిని పొందుతున్నాను

సంపూర్ణం



కేప్‌టౌన్‌లో జరుగవలసిన రౌండ్‌టేబిల్ సభకు భారతదేశాన్ని దక్షిణ ఆఫ్రికా మరొకసారి ఆహ్వానించింది

నూలు వేస్టు అమ్మకము

మీకు కావలసిన నూలు వేస్టుకు (దిండ్లకు, పరుపులకు, పక్కలకు, పెషీనరీ తుడుచుటకు పనికివచ్చునది) మాకువ్రాయండి
వాటర్ ఫీల్డు అండ్ కంపెనీ,
కోయంబత్తూరు

తారపాలిన్సు

మోటారు లారీలకు, టూరింగు సినీమాలకు, శదిరర ఉపయోగములకు కోరిన పొడవు వెడల్పులో క్రొత్తవి సప్లయి చేయుదుము
పెనుపోతుల సూర్యనారాయణరావు,
పామర్రు కోట.

మారు క్షవరము చేసికొన్నప్పుడు ఏమైను?



కేరళవజ్ర మరుగుతో వెంట్రుకలు మెత్తనగా త్వరగా తెగుటకు అనువగును

పొరారేణముగా గడ్డపువెంట్రుకలు కత్తి బాటుమంచి తప్పిపోవును. కనుక వాటిని విచ్చలవిడిగా తెగునట్లు చేయుటకు చిక్కనైన మరుగు అవసరము కేరళ వజ్రవజ్ర మరుగువిచ్చుటయేగాక దీని రసాయనిక మిశ్రమము ప్రతి వెంట్రుకను మెత్తవరచి సులభముగా తెగనిచ్చును ఇది కత్తిని గడ్డముపై జారుచేసి మంటమనక బాధలేకుండా చేయును

మీ ముఖవర్చస్సును కాపాడుకోండి!

కేరళ
క్షురపజ్ర ఉపయోగించండి
ప్లాస్టిక్ గొట్టములో తయారు. పెం. అణా 11½
కజ్జమాత్రమే
కేరళా సోప్ ఇన్‌స్టిట్యూట్, కాలికట్.
హరిశ్రామిక వాణిజ్యశాఖ
మద్రాసు ప్రభుత్వము
DISTA 2-464-4-Telugu

JEWEL FITTED WATCHES
FOR 2 WEEKS ONLY
AT LESS THAN HALF PRICES
EACH GTD. 10 YEARS



ALARM TIME PIECE
PRICE — 25/- 12/
SUPERIOR — 30/- 16/8/-

6 JEWELS
NO.108, CHROME CASE — 36/- 29/-
" ROLLED GOLD — 40/- 34/-

4 JEWELS
NO.109 FLAT SHAPE — 20/- 13/
" CENTRE SECOND — 24/- 16/-

4 JEWELS
NO.110 SUPERIOR — 40/- 29/-
" ROLLED GOLD — 30/- 24/-
Postage extra Free on order for any two Watches at a time
H. DAVID & CO.
POST BOX NO. 11424 CALCUTTA

ఫెరమసాన్
వరమలయొక్కయు,
మెదడుయొక్కయు బలహీనతకు
హెల్పాల్‌అను పదార్థములమీద ఆధారపడినది తయారు చేయబడినది రీటిశక్తులమీద ఆధారపడి యున్నది ఈ ఫెరమసాన్ కొనవలసిన అతి కాప్రయముగా తయారు చేయబడినది ఎకెప్సి, ఇన్‌కానిటీ హిస్టీరియా వ్యాధులకు వరంలేనివారికు అమోఘముగా పనిచేయును అరువది మాత్రల ధర సా 1 8 రు. 5-4-0 మాత్రమే అన్ని మందుల షాపులలోను స్టోర్సులలోను దొరకును
ఈ క్రింది ఎడ్రసుకు వైరక్షుగా వ్రాయవచ్చు
అమెరికన్ ప్రొడక్ట్స్ కో లిమిటెడ్
48 ఫోర్ట్సు వీధి, బొంబాయి

గుంటూరు జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

తెనాలికి చక్రవర్తిగారి రాక

(స్వకీయ విలేఖరి)

తెనాలి, జూన్ 28: అఖిల భారత కాంగ్రెసు కార్యాలయంనుండి చక్రవర్తిగారు మొన్న నిక్కడికి వచ్చారు గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు అలపాటి వెంకట రామయ్య, మంతెన వెంకటరాజు (ఎం ఎల్ ఏ) బి కనకసుందరరావు, కొత్తపల్లి ఉమామహేశ్వరరావు, కోగంటి వెంకట్రామయ్య, కంచర్ల మంగపతిరావు, కోగంటి శాతయ్య మొదలగు వారు ఆయనకు స్వాగతమిచ్చారు చక్రవర్తిగారు మునిసిపల్ గెస్టుహౌజులో బసచేస్తున్నారు నిన్న పాయంకాలం గోగినేని లక్ష్మీజానకీనారాయణగారు ప్రభృతులు వచ్చి చక్రవర్తిగారితో మాట్లాడి వెళ్ళారు తర్వాత చక్రవర్తిగారు విజయవాడ వెళ్ళారు వారు అక్కడ గోకులుభాయి భట్టుగారితో సంప్రదించి, యీనెల 28, 29 తేదీలలో జిల్లా కమిటీ సమావేశములు తీసుకుందురని తెలుస్తున్నది ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి చేసిన ప్రకటనలకు గుంటూరుజిల్లాలో కాంగ్రెసు పంచాయతీ ఎన్నికల సందర్భంలో జరిగిన పన్నత్రోసివేతపై ఎ ఐ సి సి ప్రతినిధి దగ్గర జూలై 7 తేదీ విచారణజరుగునని, వారి అడ్రసు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ఆఫీసు విజయవాడ అని ఉన్నదని, తమ అడ్రసు ఎ ఐ సి సి ప్రతినిధి, గుంటూరుజిల్లా కాంగ్రెసు ఆఫీసు తెనాలి అని, ఆ స్థళమే అడ్రసు కేపంపవలెనని చక్రవర్తిగారు వ్రాశారు

బనగానిపల్లెలో భూమిశిస్తు పద్ధతి

పెండెకంటి వెంకట్రామయ్యగారి విమర్శ

కర్నూలు, జూన్ 24: పెండెకంటి వెంకటసుబ్బయ్య (ఎం ఎల్ ఏ) గారు బనగానిపల్లెలో భూమి శిస్తురేటును పరిసర ప్రాంతములు రేటుతో సమానం చేయడానికి ప్రభుత్వం పూనుకొనుచున్నదన్న విషయమై ఈ విధంగా తెలిపారు రెవిన్యూ బోర్డువారు ప్రతి గ్రామములో పొరపాటుమైన భూమిని చూచి ఒకటి రెండు గ్రూపులకు చేర్పుటకు అపెట్టంటు పెటుల్మెంటు ఆఫీసరును పంపించి గ్రామాలలోనున్న యిరత భూములకంటే వీటికి యెక్కువ చేయుటకు ఉద్దేశించుట ప్రజలలో కొంత సంచలనము కలిగించినది. ఒక గ్రామములోనే ఒకభూమికి యింకొకభూమికి తేడాలు కల్పించుట న్యాయముకాదని భూమి విషయమై బాగుగా తెలిసిన నిపుణులకుగాక పెటిల్మెంటు ఆఫీసరును పంపడం విచారకరము

ఇదిగాక యిబాంభూములకు వేయబడ్డ పట్టాభూములకంటే 8 వ వంతే వుండవలెనని యింతకు క్రితం యేర్పరిచిన నియమము బనగానిపల్లె మదరాసుశాస్త్రిగులలో మిశ్రితమైన ప్పుడు ఆచరణలో పెట్టక పోవడం విచారకరము బనగానిపల్లె భూములలో మూడింట ఈనాముభూములే భూమిశిస్తు నిర్ణయించేటప్పుడు ఒకటో గ్రూపునుండి రెండో గ్రూపుకు మార్చినపుడు పట్టాభూములు మేలు పొందినప్పటికి ఒకటో గ్రూపులోనుండి యినాం భూములలో శిస్తు తగ్గించకపోవడం శోచనీయము

చేనేత పరిశ్రమ: పవరు మగ్గాలు

భారతప్రభుత్వ పరిశ్రమల మంత్రికి విజ్ఞాపన

తెనాలి, జూన్ 23 చేనేత పరిశ్రమకు కేటాయించిన అన్ని రకముల బట్టలను 1948 ఫ్యాక్టరీస్ చట్టము వర్తించకుండావున్న పవరు మగ్గాల సంస్థలు స్వేచ్ఛగా తయారుచేసి కోవచ్చునని భారతప్రభుత్వం యీమధ్య చేసిన నిర్ణయంపట్ల తెనాలి చేనేత పారిశ్రామికుల సహకార సంఘము తీవ్రమైన నిరసన తెలియచేస్తూ భారతప్రభుత్వ పరిశ్రమల మంత్రికి టెలిగ్రామ్ తంతిని పంపింది ఈ నిర్ణయంవలన చేనేతకు యిచ్చిన స్వల్ప కేటాయింపు పూర్తిగా నిరర్థకమైనదనీ, పవరు మగ్గాలకు యిచ్చిన సదుపాయమును భారతప్రభుత్వము వెంటనే రద్దుచేసి, చేనేతకు స్వల్ప రక్షణ నైనా కలుగచేయాలని కూడా అందులో కోరింది.

ఆంధ్ర సోషలిస్టు ప్రతినిధుల సమావేశం

విజయవాడ, జూన్ 26 జూలై 3 వ భారత సోషలిస్టుపార్టీ మహాసభ జరిగే సందర్భంలో-ఆంధ్రదేశానికి సంబంధించిన పార్టీ నిర్మాణసమస్యలను సభవారికి ఎరుకపరచే నిమిత్తం—ఆంధ్ర ప్రతినిధులు జూలై 7 వ మధ్యాహ్నం 1 గంటకు తమ కార్యాలయంలో సమావేశమై చర్చిస్తారు ఆంధ్ర ప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సంఘాల కార్యదర్శులు తప్పక హాజరుకావాలని ఆంధ్ర రాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటిస్తున్నారు

"ఏలూరులో జూన్ 29 వ సమావేశంకాకుండ రాష్ట్ర కార్మిక మహాసభ వాయిదా వేయబడిందనికూడా ఆయన ప్రకటించారు.

"రాబోవు ఎన్నికల్లో అధికారుల ప్రమేయం ఏమాత్రం ఉండదు"

ఎన్నికల ఉద్యోగి సుకుమార్ సేన్ హామీ

నియోజకవర్గాల నిర్ణయంపై నగరంలో రాజకీయ నాయకులతో చర్చలు

చెన్నపట్నం, జూను 27 ఎన్నికల నిర్వహణలో ఆయా పక్షములతో ప్రభుత్వోద్యోగులు జోక్యము చేసుకోరని భారత ఎలెక్షను కమిషనరు నేడు సెక్రటేరియట్‌లో జరిగిన అధికారుల సభలో పిల్లదించిరి మంత్రులు జోక్యం చేసుకోరాదన్న సూచనను మద్రాసు ఎలెక్షను కమిషనరు మంత్రుల కెరుకపరచెదరనిరి

సేన్‌గారు వివిధ ప్రముఖులతో ఎన్నికల నిర్వహణగూర్చి సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయము గైకొనిరి వివరముగా తెలుపగోరువారు ఢిల్లీకి వ్రాయవలెనని సభ్యులకు సూచించిరి అనంతరయనం అయ్యంగార్ హెచ్ డి. రాజా, ఆంథోనిపిళ్లై, ఎన్ రాజగోపాల అయ్యంగార్, హమీద్ ఖాన్, ఇస్మయిల్ సాహెబ్, డా॥ యం. కృష్ణారావు, కె పి శివస్వామి, ముత్తయ్య చెట్టియార్ బేగం అమీరుద్దీన్, హెన్సుమన్‌పతి, సుబ్రహ్మణ్య చెట్టిగారలు హాజరైరి

నియోజక వర్గముల నిర్ణయంలో అసెంబ్లీని సంప్రతించాలని సూచన

ముత్తయిచెట్టిగారు నియోజకవర్గముల నిర్ణయములో అసెంబ్లీని ప్రజా ప్రతినిధులను ప్రభుత్వము సంప్రదింపవలెననిరి జేకుమువిన్న భిన్నముగా ఎన్నికలనిమిత్తం నియోజక వర్గములుగా నిర్ణయించు చున్నామని యు, ఆగస్టులోపల ఈ విషయము తేలనిచో వచ్చే ఏడుఎన్నికలు జరుపుట కష్టమని సేన్‌గారు తెలిపిరి ఉర్దూలో జాబితాలు ప్రచురించవలెనని బేగం అమీరుద్దీన్‌గారనిరి ఎన్ వెంకటేశ్వరన్ ఐ సి ఎస్ గారు ఢిల్లీ పార్లమెంటు ఒక కమిటీ పెట్టినదనియు మద్రాసు అసెంబ్లీలో చర్చజరిగిన కాలు నియు సూచించిరి

హెచ్ డి రాజాగారు కాపనసభ్యులనే గాక, బయటివారినికూడా కమిటీలో చేర్చవలెననిరి

ఇస్మాయిల్‌గారు మాట్లాడుచూ ఎన్నికల పూర్వము ఇప్పటి ప్రభుత్వము రాజీనామా నివ్వవలెనని ఒకసూచన గానింపబడెననియు, రాజ్యాంగంప్రకారం అది సాధ్యంగాకపోయినా దేశంలో ఏర్పడిన విపరీత పరిస్థితికిది పరిష్కారమనిరి అవధికారి సభ్యులు, కాపనసభ్యులు కలఉపసంఘమును నియమించవలెను ఒకనియోజకవర్గములో అయిదుగురు సభ్యులకు తక్కువగా ఉండవలెనని ఏకసభ్యనిర్ణయంవల్ల సభ్యుల దృష్టి హ్రస్వము కొనబడు అయిదుగురు సభ్యులు ఉన్నచో ఒకరితో ఒకరు పోటీపడి నియోజకవర్గమును బాగుచేయగలరు. మైనారిటీలకు అవకాశము ఉండును ఉర్దూలో జాబితాలను ప్రకటించవలెను భాషాపరముగ అల్పసంఖ్యాకులైన వారిహక్కుల రక్షించవలెను ఎన్నికల నిబంధనలను ఆయా ప్రజలభాషలలో ప్రచురించవలెననిరి

ఎన్నికల్లో ఉద్యోగుల ప్రమేయం ఉండదు

డా॥ యం. కృష్ణరావుగారు నియోజనలైన వారందరికి ఓటు ఇవ్వవలెననియు, అధికారులు ఎన్నికలలో ఏపార్టీతో జోక్యము చేసుకోరాదనిరి ప్రభుత్వం రాజీనామా నివ్వవలెనంటే మంత్రులు రాజీనామా నివ్వవలెనని కనీసం ఎన్నికకు నిలువదలచు మంత్రులు రాజీనామా ఇవ్వవలెననిరి లక్షా 45 వేల ఓటర్లలో ఓటర్లను నిర్ణయించువారెవరనిరి సేన్‌గారు పార్టీ ఏజెంట్లు ఉద్యోగులు పొగులు పట్టగలరనిరి

"ఓటర్లజాబితాలు ఆంగ్లంలోకూడా ఉండాలి"

హెన్సుమన్‌పతిగారు జాబితాలు ప్రాంతీయభాషలతోపాటు ఆంగ్లంలోగూడా ఉండవలెననిరి బేగం అమీరుద్దీన్ గారు అన్ని పార్టీల సమావేశం జరిపి అభిప్రాయం తెలుసుకొనవలెననిరి ప్రజాస్వామ్యమవగా ఒక్క కులముయొక్క శ్రేయస్సే కాకూడదనిరి బహుళ సభ్యత్వ నియోజకవర్గములు బహుళ ఓటు ఏర్పాటు ఉండవలెననిరి పోలింగు అధికారుల పై దౌర్జన్యము జరిగిన ఎన్నికల ఫలితము ఏమి కావలెననిరి కొత్తగా ప్రాంతము న ఎన్నిక జరుపవచ్చుననీ, అట్టి చర్యలు యీ దేశమున జరుగకపోవనిరి

హమీద్ ఖాన్‌గారు ఎన్నికల నిర్వహణ ప్రజాభిప్రాయమును ప్రభుత్వము సంప్రదించకపోవుట విచారకరమనిరి రంగుపెట్టెల ఏర్పాటే మంచిదని సేన్‌గారనిరి. అంధ్రనిధిల్లెగారు నియోజకవర్గములను కాంగ్రెసువారు క్రమంగా జరపరని అనుమాన మున్నందున ఈసంఘముల న్యాయంగా ఏర్పరచవలెననిరి బహుళ ఓటుపద్ధతి పెడితే కాంగ్రెసే తుడిచిపెట్టుకుపోవునని ఎన్నిక జాబితా త్రేఓట్ల లెక్క జరుగవలెననిరి అది సాధ్యపడదని సేన్‌గారనిరి

ఎన్నికలపుడు 'రేడియో'ను ఉపయోగించుకునే అవకాశం అందరికీ ఉండాలి

హెచ్ డి రాజా, శివస్వామిగారు ఎన్నికలుస్వేచ్ఛాయుతమైన వాతావరణంలో జరుగవలెనని తెలిపిరి రాజాగారు మంత్రులు ఎన్నికలముందు రాజీనామా ఇవ్వవలెననిరి ప్రభుత్వప్రచార సంస్థలను అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించిన మిగతా పార్టీలకు గూడా ఇవ్వవలెననిరి రేడియోను బి బి సి లోవలె అన్నిపార్టీలకు ఉపయోగించుకో నివ్వవలెననిరి బహుళ సభ్యత్వం, బహుళ ఓటుపద్ధతి కులతత్వమును పెరిగి దారిన ప్రవేశపెట్టనన్న ఆరోపణ సరిగా దనిరి ప్రతి పోలింగు ప్రాంతంలోను వెయ్యి ఓటర్లు ఉంటారనియు, ఇళ్ళనను సరించి జాబితాలు తయారుచేయబడునని సేన్‌గారనిరి ఓటుచేసినవారి పేలుసనిరాలో ముంచినట్లు చేసినచో రెండోసారి ఓటుచేయుటకు వీలు ఉండదని రాజాగారు తెలిపిరి

ఎన్నికలకు ఆరు నెలలముందు కంట్రోళ్లను తొలగించినచో పర్మిట్లపై బ్రతికేవారి దుండగాలు ఎన్నికలలో ఉండవని రాజాగారనిరి

బహిరంగసభలలో ప్రభుత్వము తమను మాట్లాడకుండా చేయుచున్నదనీ అట్టి బంధనులు తొలగించవలెననీ, ఒకరికి ఒక నిబంధన అనుకూలంగాను, మరొకరికి ప్రతికూలంగాను వ్యాఖ్యానించరాదని శివస్వామిగా రనిరి

నందికొట్కూరు ఉన్నత పాఠశాల పూర్వ ఉపాధ్యాయుల స్థితి

కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ తీర్మానం

(స్వకీయ విలేఖరి)

కర్నూలు జూన్ 24: ఈ జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ అత్యవసర సమావేశం మొన్న జి యన్ బాబురావుగారి అధ్యక్షతన జరిగింది నందికొట్కూరు గాంధి మెమోరియల్ హైస్కూలు పాలకవర్గము ఆ స్కూలులోని 21 మంది ఉపాధ్యాయులను గత నేపంగి నెలవులలో పనినుండి తొలగించి, వారికి బదులు ఇతరులను పాఠశాల తెరుచునపుడు నియమించి నందులకు వగచుచు ఈ చర్య విద్యాశాఖాధికారి అజ్ఞకు వ్యతిరేకముగా మన్నందున విద్యాశాఖాధికారి ఉపాధ్యాయుల కడగండ్లను సానుభూతితో విచారించి వీరినిపనిలో చేర్చుకొనుటలు పాలకవర్గముపై ఒత్తిడి చేయవలెనని తీర్మానించారు. ఉపాధ్యాయులకు న్యాయము చేకూరుటట్లు చేయుటకు దక్షిణ భారత ఉపాధ్యాయ సంఘములవారు కృషి చేయవలెనని యింకొక తీర్మానము చేశారు.

జిల్లా ఉపసంఘ అధ్యక్షుడు డి యన్ బాబురావు కార్యదర్శి హనూమాన్, కృష్ణమూర్తి, కార్యనిర్వాహకవర్గ సభ్యుడు శేషయన్ పసుపతిగార్లు జిల్లా విద్యాశాఖాధికారి జి అరుళానందంగారిని నిన్న కలసుకొని ఈ విషయమై విన్నవించుకొన్నారు.

నీలం సంజీవరెడ్డిగారి చిత్రపట ఆవిష్కరణ

బెల్లారి (అనంతపురముజిల్లా) జూన్ 25 ఈ గ్రామోద్ధరణ సంఘమువారు ఇటీవల సమావేశమై మంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఈప్రాంత్య ప్రజలకు చేసిన సేవకు చిహ్నముగా, ఇక్కడ వారితండ్రి కీ॥శే॥ చిన్నపరెడ్డిస్మారక పాఠశాలలో, వారి చిత్రపటమును త్వరలోనే ఆవిష్కరించటానికి తీర్మానించిరి చావలి జాగేశ్వరరావుగారు ఈ చిత్రపట రచనకు నియమింపబడినారు

కరతలపు సత్యనారాయణ మూర్తి గారి మరణం

పగడం (తూ గో జిల్లా) జూన్ 23 ఈ గ్రామవాసి దేశసేవకుడు కరతలపు సత్యనారాయణమూర్తిగారు నేడు స్వర్గస్థులైనారు 1920 లో ఆంగ్లవిద్యనుమాని సహాయ నిరాకరణోద్యమమున జేరారు అప్పటినుండి దేశసేవ జేయుచు 1930 లో ఉప్పుసత్యాగ్రహము చేశారు. పోలీసుల లాఠీలకు గురియైనారు 1932 లో కాకినాడలో సత్యాగ్రహము చేసినపుడు పోలీసులు క్రూరముగా కొట్టగా అప్పటినుండియు వాడీవ్యాధితో తీసుకొంటున్నారు

పొన్నూరు సంస్కృత కళాశాల ప్రారంభోత్సవం

కాశీ కృష్ణాచార్య ప్రభృతుల ప్రసంగాలు

పొన్నూరు, జూన్ 24: శ్రీ భావనారాయణస్వామివారి దేవస్థానం యాజమాన్యమున జరగుచున్న సంస్కృతపాఠశాల 22 వ తేదీన కళాశాలగా అవధానశిరోమణి కాశీ కృష్ణాచార్యులుగారు ప్రారంభోత్సవం చేశారు బందరు జాతీయకళాశాల ప్రిన్సిపాల్ యన్ టి జి వరదాచార్యులుగారు అధ్యక్షత వహించారు

కృష్ణాచార్యులుగారు సంస్కృతమును ప్రతి స్త్రీ, పురుషుడు విధిగా నేర్చుకొనవలెనని చెప్పారు

గుంటూరు ఎ సి కళాశాలఆచార్యులు జమ్మలమడక మాధవరాయశర్మగారు ప్రస్తుత కాలమందు సంస్కృతానికి ప్రాధాన్యం లేకపోయినప్పటికి యిక్కడుండు ప్రాముఖ్యత విధిగా వస్తుందనీ, సంస్కృత ఉపాధ్యాయులకు విశిష్ట స్థానం లేకపోవడం విచారకరమనీ అన్నారు హిందూదేవాలయ ధర్మదాయ బోర్డు కమిషనరు పి కాశేశ్వరరావు, చల్లా సిద్ధయ్యశాస్త్రిగార్లు ప్రసంగించారు

ప్రధానోపాధ్యాయుడు చల్లా సత్యనారాయణశాస్త్రిగారు కృతజ్ఞతలు సమర్పించారు సంస్కృతవిద్యార్థులు నూటికి నూరుమంది ఉత్తీర్ణులవుతున్నారని పిల్లదించారు అనంతరం సభ సమాప్తి చెందినది

తేనేటివిందు, వింజమూరి శ్రీనివాసాచారి, చదలవాడ సుబ్బయ్యగార్ల పాటకచ్చేరీలతో కార్యక్రమం ముగిసింది.

ప్రకాశం పంతులుగారి రాక

పొన్నూరు, జూన్ 24: శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్నరాత్రి 8½ గంటలకు యిచ్చటికి వచ్చారు వారికి అధరాపురపు శేషగిరిరావు జాట్టరు చెందూరి పాలబిళరావు ప్రభృతులు స్వాగతమిచ్చారు తుట్లు ప్రక్కల ప్రజలు వెయ్యిమంది హాజరైన బహిరంగసభలో పంతులుగారు అరగంటగా యీ మధ్య తాము ఢిల్లీ వెళ్ళవలసివచ్చిందనీ, దొంగపనులుచేసే దొంగవాళ్ళంతా పంచాయతీ యెలెక్షనులలో పాల్గొనడమే ఇందుకు కారణమనీ, తమకే జయమైనదనీ అన్నారు.

ఇంతలో బ్రహ్మాండమైనవర్షము ప్రారంభమైనందున ఆగిపోయింది పంతులుగారు లక్ష్మీనారాయణ, శేషగిరిరావుగారితో రంగాగారి యింటికి వెళ్లారు. స్వ వి

మహాత్మాగాంధీ చేసికు ట్రెయినింగు స్కూలు

విజయనగరం, జూన్ 26 వంటిశాడిలోని మహాత్మ గాంధి చేసిక్ ట్రెయినింగు స్కూలు మేనేజరు పసుమర్తి వీరభద్రుడు (ఎం ఎల్ సి) గారు ఇట్లు వ్రాయుచున్నారు మొదటి సంవత్సరం ట్రెయినింగు పొందుటకు విద్యార్థులు తే 8-7-50 లోపున దరఖాస్తులు పంపవలెను విద్యార్థులు 15 సంవత్సరములు దాటి 25 సంవత్సరములలోపు వయస్సువారై యుండవలెను ఎనిమిదవ క్లాసుగాని మూడవ ఫారముగాని చేసు అయియుండవలెను శిక్షణ రెండు సంవత్సరములు విద్యార్థికి రూ 18/- స్టైపెండు ప్రభుత్వం ప్రతినెల ఇచ్చును, స్కూలు తే 17-7-50 నుంచి పనిచేయును ఇదివరకు దరఖాస్తులు పంపినవారు తిరిగి పంపనక్కరలేదు

ప్రొద్దుటూరు ఎలెక్ట్రిక్ కార్మికులసభ

ప్రొద్దుటూరు, జూన్ 24 స్థానిక పవర్ అండ్ లైటు లిమిటెడ్ కార్మికుల సభ ఒకటి నిన్న పద్మనాభశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. సుబ్బారావు, జోసెఫ్, రామబూర్తి మొదలైన వారు విజయవాడ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ అవార్డును ప్రభుత్వం అమలు జరుపనందుకు అసమ్మతి పెల్లడిస్తూ ఉపన్యసించారు

ప్రభుత్వం తమవారి విద్యుచ్ఛక్తిని స్వాధీనపరచుకుని సరఫరా చేయుటకు ప్రయత్నములు చేస్తోన్నందుకు ఆనందమును పెలిపుచ్చుతూ ఇదివరలో కాలువులోయున్నవారి జీతాలు త్వరలో యిప్పించి, ప్రభుత్వం మరల వారిని ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరుతూ తీర్మానించారు. (స్వ వి)

యడవూరు రైతు అరెస్టు

తెనాలి జూన్ 26 తాలూకా యడవూరు వాస్తవ్యుడు పంచర్లు పున్నయ్య అను తెనాలి తాలూకా సర్కిలు ఇన్‌స్పెక్టరుగారు 22 తేదీ అరెస్టు చేసి రిమాండులో ఉంచారు. ఆగ్రామ రజకునిపై దౌర్జన్యం చేసినట్లుఆయనపై ఛార్జీ పెట్టబడింది ఆంధ్రరాష్ట్ర రజకజనసేవా సంఘం వారు ప్రభుత్వంవద్దకు పంపిన రాయబారం ఫలితంగా పోలీసువారికి ఈదౌర్జన్యం విషయమై దర్యాప్తుచేయాలని ఉత్తర్వులు వచ్చాయని తెలిసింది స్వ వి

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్టాకు పంపర్లు కావలెను

పెదన (కృష్ణా జిల్లా)
తిరువూరు (")
కోలారు (మైసూరు స్టేటు)
కందుకూరు (నెల్లూరు జిల్లా)

వివరములకు

మేనేజరు,
ఆంధ్రపత్రిక, లిమిటెడ్, మద్రాసు



కిర్లోస్కర్

సెంట్రిఫ్యూగల్ పంపులు

అప్‌సైడ్ పంపు—ఇవి వ్యవసాయక పారిశ్రామిక పనులకు మిక్కిలి ఉపయుక్తమైనవి అని దృఢముగా నిర్మింపబడినవి. ఎక్కువకాలము మనుట చేతను, రిపైరువల్లను వాటి ప్రయోజనము వాటికి హెచ్చు దున్నది. అప్‌సైడ్ పంపు.



బిఎస్‌పి పంపు—మిక్కిలి అరుదినమైన పద్ధతులమీద రిపైరుచేయబడి నిర్మింపబడినవి. ప్రతి పంపు ఫ్యాక్టరీ నుండి పంపవక్కుడు పూర్తిగా పరీక్షింపబడును. ఈ పంపులు పరిశ్రమలలోను వ్యవసాయ పనులలోను విరివిగా వాడబడుచున్నవి
బిఎస్‌పి పంపు.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
కిర్లోస్కర్‌వాడి

ఎస్. ఎస్. ఎల్. సి.
తెలుగు మీడియం — తరగతులు సా 5 నుండి రా 8 గం వరకు
తమిళ మీడియం
ఇంగ్లీషు మీడియం } తరగతులు ఉ 10-30 నుండి సా 4-30 గం ల వరకు
తరగతులు చురుకుగా జరుగుచున్నవి.
మణి'స్ ట్యుటోరియల్ కాలేజి,
లజ్, మైలాపూరు, మద్రాసు

స్టాకు సిద్ధంగా వున్నది
రకట్టా 7½, హెచ్ పి 11 హెచ్ పి ఆయిల్ యింజన్లు వర్టికల్
వివరములకు:
మాడరన్ ఎలెక్ట్రిక్ కంపెనీ,
301, లింగిచెట్టి వీధి,
మద్రాసు.

అమ్మకము

2440-5/9 చదరపు గజముల నేలపై కట్టబడినదియు, 31-12-1951 వరకు (లీజు తీరిన తర్వాత తిరుగా యిచ్చే పద్ధతిలో) సింధియా స్టీము నేవిగేషను కంపెనీకి విశాఖపట్నం పోర్టు అధికారులచే యిజారాకు యివ్వబడినదియు, ప్రథమములో ఒక శాపలా మనిషి గది, ఒక వంటశాల, పాయిఖానాలతో ఎలక్ట్రిసిటీయు పైపులుగలిగి, 272 సి సి. అడుగులలో కట్టబడలచినదియు, విశాఖపట్నం పోర్టు ఆవరణలో ఏ క్లాసు రైల్వే లెవల్ క్రాసింగు గేటువద్ద నున్నదియు అగు జి ఐ రేకుల పెద్దు అమ్మబడును కొనదలచినవారు క్రమమైన రేటు తెలియపరుస్తూ మెస్సర్సు సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్ బల్లార్డు ఎస్టేటు, బొంబాయి వారికి 15-7-50 తేది లేదా తరువాతగా గాని వ్రాయగోరెదము.

నాసృష్టికర్త

వి యస్ యస్ ఆర్ ఐ యం ఎ గారు (యిమ్మిడి సత్యనారాయణ, రిజిస్టర్డు ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్)

నేనే దేశస్తుడను నే పుట్టిన రెండవ ఏటనే నన్ను చంపాల్నని విదేశస్తులు నాతో యుద్ధానికి దిగారు. కోర్టుద్వారాను నా ఉపయోగం నిమిత్తం పెట్టిన నాకు పరాయం చిరకాలికి తప్పిందికాదు. వారికి పదిహేనేండ్లు నాసే పుట్టినప్పటినుండి స్వదేశ సేవయే నా మతం నాతో స్నేహంకలసిన పిల్లలంతా విరోధులుగనూ నిరతరారోగ్యముగను బలవంతులుగను ఉంటున్నారు. మీ పిల్లలకు కూడ నాతో స్నేహం కలపండి. మీకు యింతవరకు గల విదేశ వస్తు వ్యామోహాన్ని మాన్పిస్తాను నన్ను తీసుకువెళ్లేముందు చూడవలసినది నా సృష్టికర్తగారి ఫోటోనుర్తు నేను అన్ని అంగళ్ళలో మన్నాను

జె డబ్ల్యు డిపోవారి 'గ్రైప్ టానిక్'
వర్తకులకు విక్రయదార్లు:
వి యస్ నారాయణ సన్సు, హెచ్. ఓ కాకినాడ
బ్రాంచీలు: విజయవాడ, విశాఖపట్టణం, విజయనగరం, అనకాపల్లి

జోధపూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.
(జోధపూర్ సంస్థానములో ఇన్‌కార్పొరేటు చేయబడినది మెంబర్లబాధ్యత పరిమితమైనది)
హెడ్డాఫీసు: జాలోరి గేట్ జోధపూర్ బ్రాంచ్: నారాయణ బాగ్ బజార్ సికింద్రాబాద్
జారీచేసిన మూలధనం రు 1 00 00 000 | చెల్లించబడిన మూలధనం రు50 00 000
రిజర్వు ఫండు రు 5 00 000
సేవింగ్సు బ్యాంక్ అకౌంటు— సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద 5 రూపాయల బాకీమీద రు 20 000/ వరకు. రోజువారీ నిలవలమీద సాలుకు 1% వంతున గాని కనీసపు నెలవారి నిలవలమీద సాలుకు 1½% వంతున గాని రిపాజిట్ల అవసరకారము వడ్డీ యివ్వబడును. సరళమైన రేట్లలో కాలపరిమితులకు రిపాజిట్లు అంగీకరించబడును అన్నిరకముల బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.
మద్రాసు బ్రాంచి,
36, గోవిందప్ప నాయక్ స్ట్రీట్
సికింద్రాబాద్ బ్రాంచి,
కింగ్సువే, సికింద్రాబాద్ (దక్కన్)
సి హెచ్ దివాన్జీ,
మేనేజరు

ఉత్తర కొరియాపై అమెరికన్ విమానాలు పోరాటం ప్రారంభించినై

ఉత్తర కొరియాపై ఆంక్షలు

ఐక్యరాజ్యసమితి సైన్య సంఘ సమావేశం

లేక్‌సక్సెస్, జూన్ 27 ఐక్యరాజ్య సమితి సైన్యసంఘం ఈ వేళ యిక్కడ సమావేశం అయింది. దీనికి రష్యా ప్రతినిధి హాజరుకాలేదు. ఈసమావేశంలో ఉత్తర కొరియాపై విధించదగిన ఆంక్షలను గురించి చర్చించగలరని తెలుస్తున్నది

అమెరికన్ సేనలకు ట్రూమన్ ఆదేశం

1 వ పేజీ తరువాయి

నెలకొల్పబడిన క్రమ ప్రభుత్వ సైన్యాలమీద, దురాక్రమణ జరుపుతున్న ఉత్తరకొరియా సేనల్లో దాడిచేసినవి. దండయాత్ర జరుపుతున్న సేనలు యుద్ధాన్ని విరమించి, 38 వ అక్షాంశరేఖకు ఉపసంహరించుకోవాలని భద్రతామండలి ఆదేశించినది. కాని ఉత్తరకొరియా సేనలు దీనిని పాటించకుండా దాడిని కొనసాగిస్తునే ఉన్నవి

ఈ తీర్మానాన్ని అమలు జరపటానికి ఐక్యరాజ్యసమితి సభ్యులంతా తోడ్పడాలని భద్రతామండలి కోరినది ఈ పరిస్థితులన్నిటినీ పట్టి, అమెరికన్ నౌకా, వైమానిక బలాలు కొరియా ప్రభుత్వానికి సంపూర్ణ రక్షణ, సహాయాలను ఇవ్వవలసినదని నేను ఉత్తరువు చేశాను.

కమ్యూనిజం వైఖరిలో మార్పు

స్వతంత్ర దేశాలను జయించటానికి విప్లవాచర్యలను మాత్రమే ఉపయోగించే ఘట్టాన్ని కమ్యూనిజం దాటిపోయిందనీ, ఇంక యుద్ధాలవల్లనూ, దురాక్రమణవల్లనూ జాతిని పాధించ ప్రయత్నిస్తుందనీ కొరియా దండయాత్ర స్పష్టపరుస్తున్నది అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడ వలసినదని భద్రతామండలి చేసిన ఆదేశాలను కమ్యూనిజం ఉల్లంఘించింది

పార్మోజా రక్షణ

ఇటువంటి పరిస్థితుల్లో ఫార్మోజా ద్వీపాన్ని కమ్యూనిస్టులు ఆక్రమిస్తే, దానివల్ల మొత్తం పసిఫిక్ ప్రాంత్ర మంతటికీ, అక్కడి చట్టబద్ధంగా తమ విధులను నిర్వర్తిస్తున్న అమెరికన్ బలాలకూ ప్రమాదం రాగలదు

దక్షిణ కొరియాకు సాయపడమని మండలి ఆదేశం

కొరియా రిపబ్లిక్‌మీద ఉత్తర కొరియా సేనలదాడి శాంతిని భంగ పరిచినట్లు భద్రతామండలి నిశ్చయించినది, దాని సిఫారసట యుద్ధ చర్యలను విరమించి 38 వ అక్షాంశరేఖ వెనుకకు ఉపసంహరించుకోవలసినదని ఉత్తర కొరియా కోరినది ఉత్తర కొరియా అధికారులు యుద్ధ చర్యలను విరమించటం కానీ, సేనలను ఉపసంహరించుకొనటం కానీ చేయలేదని ఐక్యరాజ్యసమితి కొరియా కమిషన్ భద్రతామండలికి తెలియ జేయటం వల్లనూ, అంతర్జాతీయ శాంతి భద్రతలను నిలవ బలెనంటే తక్షణం సైనికచర్యలు తీసుకోవాలని హెచ్చించటం వల్లనూ, తక్షణ శాంతిని తొలకొల్పటానికి తగిన చర్యలుతీసుకోవాలని కొరియా రిపబ్లిక్ సమితికి విజ్ఞప్తి చేయటం వల్లనూ దురాక్రమణను తిరగ కొట్టి అంతర్జాతీయ శాంతిభద్రతలను నెలకొల్పే నిమిత్తం కావలసిన సహాయాన్ని కొరియా రిపబ్లిక్‌కు సమితి ఫభ్యులంతా చేయాలని భద్రతామండలి సిఫార్సు చేసినది

సమితి సిద్ధాంతాలకు విరుద్ధంగా కొరియామీద జరిగిన ఈ దురాక్రమణ పరిణామాలను సమితి సభ్యులంతా శ్రద్ధగా ఆలోచించగలరని నాకు తెలుసు

భూసైన్యాలు చర్యతీసుకోవు

వాషింగ్టన్, జూన్ 27 కొరియా యుద్ధంలో అమెరికన్ శౌర్యం కలిగించుకునే విషయమై ప్రెసిడెంటు ట్రూమన్ చేసిన ప్రకటనను బట్టి అమెరికా భూతల సైన్యం రంగంలోకి దిగే అవసరం లేదని రక్షణమంత్రి జాన్సన్ నేడు వివరీకరించాడు

సైనికోద్యోగులతో ట్రూమన్ సంప్రదింపులు

ఉన్నత సైనికోద్యోగులనూ, రాజకీయ, శాసన సభాప్రముఖులనూ కొరియాపరిస్థితిపై సంప్రదింపులు జరపటం కోసం ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు వైట్ హౌస్‌కు ఆహ్వానించాడు. విదేశాంగమంత్రి ఎచిసన్, రక్షణ మంత్రి జాన్సన్‌విడిగా ఈ వేళ ట్రూమన్‌తో సంప్రదిస్తారు.

ప్రతివారం అధ్యక్షుడిని కలుసుకునే పరిపాలనా ద్యోగులేకాక ఉభయసభల విదేశాంగ వ్యవహారాల కమిటీల సైనిక వ్యవహారాల కమిటీల అధ్యక్షులూ ట్రూమన్ చేత ఆహ్వానించబడిన వారిలో ఉన్నారు జాతీయరక్షణ పాధాన్య సంస్థ అధ్యక్షుడు స్టూవర్ట్ సైమింగ్టన్ కూడా ఈ సంప్రదింపుల్లో పాల్గొంటున్నాడంటే వాటి ప్రాధాన్యతను ఊహించుకోవచ్చును

ఆయుధ సామగ్రి ఉరికించబడుతున్నదని మెకార్థర్ ప్రకటన

టోకియో జూన్ 28 ముట్టడిలోఉన్న సేవూల్ రాజధానిని సంరక్షించడానికై సర్వసేనాని జనరల్ డగ్లస్ మెకార్థర్ ఈవేళ తెల్లవారుజామునే జపానునుంచి మధ్యరకం మెరౌడర్ బాంబరు విమానాలను షూటింగ్ స్టార్ జెట్ పోరాట విమానాలను యుద్ధరంగానికి నిముషాలమీద ఉరికించాడు

అప్పుడే ప్రతిపక్ష సైన్యాలపై పెద్దఎత్తున రాళ్లుకూడా ప్రారంభమైనవి వెళ్ళీ వెళ్ళటంతోనే తాము దాడి ప్రారంభించి 33 టన్నుల రష్యన్ టాంకులను ఆరిటిని ఒక్కదఫాలో ధ్వంసంచేసి పారేశామని ఒక బాంబరు విమానంలోని వైమానికులు చెప్పారు

షూటింగుస్టార్ జెట్ విమానాలతో టాంకు కవచాలను కులువుగా ఛేదించగల రాకెట్టులను కూడా పూశారాగా వేసుకువెళ్లారు. 38 వ అక్షాంశరేఖకు దిగువన దక్షిణకొరియా రిపబ్లిక్ సహాయార్థమై పోరాటం సాగించడానికి గాను వైమానిక నౌకాదళాలను కొరియాకు పంపుతున్నామని జనరల్ మెకార్థర్ ఇదివరకే ప్రకటించాడు.

కొరియాలో యుద్ధకార్యాలయం సైతం ఏర్పాటుచేయబడిందని మెకార్థర్ వెల్లడించాడు. ఈ కార్యాలయం ఏర్పాటుచేసింది సేవూల్‌కు 25 మైళ్ళదూరంలోఉన్న సువోన్‌లో అయిఉంటుందని అనుకుంటున్నారు కార్యాలయం ఎక్కడ ఏర్పాటు చేసింది అధికారరీత్యా వెల్లడించబడలేదు దక్షిణకొరియా ప్రభుత్వ సైనికకార్యాలయం కూడా సేవూల్ నుంచి నిన్నకు వోగా కదిలి తీసేయబడినట్లుగా ఇంతకుముందు వార్త వచ్చింది దక్షిణ కొరియన్ సైన్యాలు రాజధానికి ఉత్తరంగాఉన్న ఇమ్జిన్‌కా వది వెంట స్థావరాలు ఏర్పరచుకుంటున్నట్లు తెలుస్తున్నది జపానునుంచి అమెరికన్ బాంబరు విమానాలూ ఫైటరు విమానాలూ తెల్లవారుజామునకల్లాలు గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) కొరియాకు బయలుదేరిపోయినై అసమయంలోనే సేవూల్‌కూ టోకియోకూ వడుమ ఓలిఫోన్ రేడియో వార్తాప్రసారానికి మళ్లీ ఇంకోసారి హఠాత్తుగా విఘాతం వచ్చింది ఆ ఆగిపోటం ఆగిపోవటంమళ్లీ ఇంత వరకూ అంటేదాదాపుకిగంటలపాటు వార్తలు రాకపోలేదు

మధ్యాహ్నానికి వార్తాప్రసారం కొద్దిగా వినపట్టం ప్రారంభించిందికానీ, స్వరంచాలా హీనంగా ఉన్నందున ఏమీ చెబుతున్నదీ సరిగా వినిపించలేదు చివరికి వగరం ఇంకా దక్షిణ కొరియన్ల వశంలోనే ఉందా, లేక ఉత్తర కొరియన ఆక్రమించుకున్నారా అన్నదికూడా తిన్నగా తెలియలేదు

"అమెరికా చర్యకు ఆధారం జూన్ 25 వ భద్రతామండలిచేసిన తీర్మానంలోని ఆఖరు పేరా ఈ తీర్మానాన్ని అనులుచేయడానికి గాను సభ్యదేశాలు తమశక్తినంచన లేకసహాయ పడాలని ఈ పేరా చెబుతున్నది ఈ తీర్మానాన్ని ఉత్తరకొరియా లక్ష్యపెట్టక దురాక్రమణ సాగించడం వల్లసైనికచర్యలు త్వరగా సాగించ వలసి వచ్చింది"

ఉత్తరకొరియా వారిని ఎగదోసి రష్యా ఐక్యరాజ్యసమితిలో తెగతెంపులు చేసుకొన్నదనీ, అమెరికాలాంఛనపోతే ఈ లోపుగా దురాక్రమణపథంలోచే అవకాశంఉన్నదనీ అమెరికనులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది

భద్రతామండలి తీర్మానంచెల్లదని ఉత్తర కొరియా

లండన్, జూన్ 28 కొరియా విషయమై ఆదివారంనాడు భద్రతామండలి చేసిన తీర్మానం చెల్లనేరదని చెప్పతూ ఉత్తర కొరియా ప్రభుత్వం నిన్నటిరోజున ఒక ప్రకటన చేసినట్లుగా న్యూచైనా వార్తాసంస్థ వెల్లడించింది కొరియా ప్రజాస్వామ్య ప్రభుత్వం గాని చైనా రష్యాలంటి అగ్రరాజ్యాలుగాని చర్చలలో పాల్గొనలేదు కాబట్టి ఆతీర్మానం క్రమబద్ధంకాదని ఉత్తర కొరియా ప్రభుత్వం అంటున్నదట

కొరియా విషయంలో భద్రతాసంఘం కార్యక్రమం

లేక్‌సక్సెస్, జూన్ 27: భద్రతా సంఘం యుద్ధం విరమించవలసినదని ఇచ్చిన ఆదేశాన్ని ఉత్తర కొరియా తిరస్కరించింది అందుచేత భద్రతా సంఘం ఈ విషయంలో ముందు కార్యక్రమానికి పూనుకోవలసి ఉన్నది ఈ కార్యక్రమ అర్థికాంక్షలు విధించడం గాగాని సైనికాంక్షలు విధించడంగా గాని పరిణమించవచ్చును అర్థికాంక్షలు విధిస్తే రైలు, తపాలా మొదలైన రవాణాసౌకర్యాలన్నీ రద్దుపరిచాలి సైనికాంక్షలు తీసుకుంటే ఐక్యరాజ్యసమితిరాజ్యాల నౌకాస్థల వాయుబలాల ద్వారా ఉత్తర కొరియాకు దిగ్బంధం కలిగించాలి

మళ్లీ భద్రతాసంఘం సమావేశాన్ని రష్యా బహిష్కరించవచ్చును అయినా భద్రతా సంఘం ఈ వేళరాత్రి సమావేశం కాబోతున్నది.

సేవూల్‌లో ఉత్తర కొరియా సేనలప్రవేశం

టోకియో, జూన్ 28 ఉత్తర కొరియన్ సైన్యం తెల్లవారుజామున 3 గంటలకు (గ్రీన్విచ్ కాలమానం ప్రకారం) సేవూల్ నగరంలో ప్రవేశించినదని ఉత్తరకొరియా పియాంగియాంగ్ రేడియో ప్రకటించింది

ఉత్తరకొరియన్ సైన్యాలు ప్రభుత్వ కార్యాలయాలను స్వాధీనపరచుకున్నారనీ, జైళ్ళలోకుండి రాజకీయ ఖైదీలను విడుదలచేసినవనీకూడా ఆ రేడియో ప్రకటించింది కొరియన్ సేనానాయకులు రాజధానికి దక్షిణాన 12 మైళ్ళ దూరంలోఉన్న కిహుంగ్ నగరానికి ఉపసంహరించుకున్నారని ఇంతకుముందువచ్చిన ఒక వార్తవల్ల తెలుస్తున్నది.

ఆదివారంనాడు ప్రతిపక్ష సైన్యాలు స్వాధీనపరుచుకొన్న కేబన్ నగరంలో అమెరికన్ మిషనరీల కుటుంబాలు నాలుగైదు చిక్కుబడి పోయినట్లుగా తెలుస్తున్నది

విమానాలమీద 500 పౌండ్ల రకం బాంబులు 50 కాలిబర్ రకం మరుతుపాకులు పంపబడినవని మెకార్థర్ వెల్లడించాడు.

అధ్యక్షుడు ట్రూమన్ తన ప్రకటనలోనిన్న ఏయే స్థావరాలపైకి రక్షించాలని నిర్దేశించాడో ఆ స్థావరాలకేనీ బహుపైపులనుంచి అమెరికన్ నౌకాదళాలు రయంగా బయలుదేరి వస్తున్నవి. జపాను ద్వీపసమూహంలో దక్షిణదిశ అయిన ఇటాజూకేలో నౌకాదళ కేంద్రం ఏర్పాటు చేయబడుతుందని అనుకుంటున్నారు

అమెరికన్ పౌరులను సేవూల్‌నుంచి ఉపసంహరిస్తున్నప్పుడు యాక్ విమానాలవల్ల ప్రమాదం రాకుండా అండవ నిలబడి కాపాడిన ముస్టాంగ్ ఫైటర్ విమానాలు ఇకనుంచి తిక్కిన విమానాలతో కలిసి అసలు పోరాటంలో పాల్గొంటయ్

కొన్ని జపానురేవులలో ఇప్పుడు అమెరికన్ నౌకలన్నవి బ్రిటిష్‌నౌకలే ఎక్కువ ఉన్నయ్

బ్రిటిష్ దూరప్రాచ్య నౌకాదళంలో చాలా నౌకలు ఇప్పుడు జపానురేవులలో లంగరు వేసుకొని ఉన్నవనీ, విమానవాహక నౌక ట్రయంఫ్, క్రూయిజర్ జమైకా, హిస్పాక్ కన్నార్ట్‌లనే డిస్ట్రాయర్లు బ్లాక్ స్వాన్, అలాక్రిటి, హార్ట్ అనే ఫ్రిగేట్లు ఈ నౌకలలో ముఖ్యంగా పేర్కొనదగినవనీ, బ్రిటిష్‌నౌకాదళ ప్రతినిధి ఒకడు వెల్లడించాడు.

బెల్ఫాస్ట్ అనే క్రూయిజర్‌లో మకాము చేస్తున్న రియర్ అడ్మిరల్ ఆంట్రూస్ ఈ పటాలానికి నాయకుడు

కొరియాలో ఉపసంహరణ కార్యక్రమంలో తోడ్పడడానికి కావలెనంటే జపానురేవులనుంచి 10 బ్రిటిషు యుద్ధనౌకలను సహాయం పంపుతామని దూరప్రాచ్య నౌకాదళ సేనాని సర్ పాట్రిక్ బ్లయిత్ ఈ వేళ మెకార్థర్‌కు ప్రతిపాదనచేశాడు

సింగ్మన్‌రీ విజ్ఞప్తి

సేవూల్ రేడియోనుంచి నిన్నరాత్రి సింగ్మన్‌రీ ఈవిధంగా విజ్ఞప్తి చేశాడు. సేవూల్ రేడియో ద్వారా నిన్న రాత్రి ప్రసారమైన అఖరు సందేశం ఇదే ఈవిధంగా విజ్ఞప్తిచేశాడు. "కలసిన నౌకాదైవానిక సహాయం అంతా పంపుతున్నానని జనరల్ మెకార్థర్ నాకీవేళ వర్తమానం పంపాడు ఆసహాయం అందేవరకు దురాక్రమణ దారులను తరిమివేయడానికి విశ్వప్రయత్నం చేయవలసిందని దక్షిణ కొరియన్లకు నా ప్రార్థన సత్వరమే యుద్ధం సమాప్తమై కొరియా అంతా ఏకీకృతంకాగలదని విశ్వసిస్తున్నాను"

టోకియోలో నిన్నటిరోజున కొరియా ప్రతినిధి కిమ్‌జూ సత్వరమే ఆయుధాలు పంపవలసిందని విజ్ఞప్తిచేస్తూ ఇలా అన్నాడు "ఆయుధాలు మందుగుండుసామాను ఇవి రెండే జయాపజయాలను తేల్చివేస్తయ్ ఉత్తరకొరియన్లకు టాంకులు విమానాలు అపారంగా ఉన్నయ్ మా సైన్యాల పరిస్థితి ఈ క్షణాన తీసికట్టుగా ఉండడానికి ఇదే ప్రధాన కారణం

ఉత్తరకొరియా టాంకులు పదాతిదళాలు సేవూల్‌కు 8 మైళ్లదూరంలోఉన్న చాంగ్జన్ వరకు చొచ్చుకొచ్చినయ్ కాని తర్వాత దక్షిణకొరియన్ సైన్యాలు ఎదురుదాడిచేసి సేవూల్‌కు ఈశాన్యంగా 12 మైళ్లదూరంలో ఉన్న ఉయిజోంగ్బూవరకు ప్రతిపక్ష సైన్యాలను తరిమికొట్టినయ్"

ఉత్తరకొరియా విమానాలే సేవూల్ సమీపంలోఉన్న కింపూ విమానాశ్రయంమీద దాడిచేసి రన్వేను కొద్దిగా పాడుచేసినయ్ కాని విమానాశ్రయం ఇంకా ఉపయోగించుకోటానికి తగిన స్థితిలోనే ఉంది సేవూల్ ఉత్తర సివార్లలోఉన్న కొండలపైకి ఎక్కిచూస్తే ఉత్తరకొరియన్ సైనికులు అల్లంతదూరంలో కనిపిస్తున్నారు. కాని నగరంలోఉన్న 20 లక్షలమంది జనాభా ఏమీ

కొరియాలో ఇంక బలాబలాలు తేలాలి

మెకార్థర్ ప్రకటన

టోకియో, జూన్ 28: "ఆకస్మికదాడి వల్ల ఉత్తర కొరియాకు లభించిన అనుకూల పరిస్థితులు ఇప్పుడు తొలగిపోయినవి ఉభయ పక్షాలకూ స్థిరంగా నిలవటానికి కలకళలు ఇప్పుడు పరీక్షించబడుతున్నవి" అని జనరల్ మెకార్థర్ నేడొక ప్రకటనలో తెలియజేశాడు

భయభ్రాంతులు కాకుండా ప్రశాంతంగా ఉన్నారు

జపాన్ నుండి కొరియాకు అమెరికను విమానాలు

టోకియో, జూన్ 28 సేవూల్ రేడియో నుంచి నిన్నరాత్రి పరిగ్గా 12 గంటలకు హఠాత్తుగా వార్తాప్రసారం ఎందువల్లనో ఆగిపోయింది ఉత్తర కొరియన్ సైన్యాలు రాజధానిని ఆక్రమించుకోటంవల్ల వార్తాప్రసారం ఆగిపోయిందేమో నని జనరల్ మెకార్థర్ కార్యాలయంలో మళ్లీ ఆదుర్దా పడుతున్నారు దక్షిణ కొరియా రిపబ్లిక్ సంరక్షణార్థం అమెరికన్ వైమానిక నౌకాదళాలు నిన్న అపరాత్రివేళ జపానునుంచి బయలుదేరినవి వైమానికనౌకా సైన్యాల పంపమిని అధ్యక్షుడు ట్రూమన్ ఆదేశం చెప్పిన కొద్ది గంటల లోగానే దక్షిణాన ఒక యుద్ధకార్యాలయాన్ని ఏర్పాటు చేయటం అయిందని జనరల్ మెకార్థర్ ప్రకటించాడు. ఆయుధాలు మందుగుండు సామాను దళచకా విమానాలమీదను నౌకలమీదను రవాణా చేయబడుతున్నవి అమెరికా సహాయం అందేవరకు ప్రాణాలకు తెగించి అయినా పోరాడి రాజధానిని సంరక్షిస్తూ ఉండవలసిందని సేవూల్ రేడియో నిన్నరాత్రల్లా సైనికులకు విజ్ఞప్తులు చేస్తూవచ్చింది దక్షిణ కొరియా సైన్యాలు కమ్యూనిస్టు సైన్యాలపై ఎదురుదాడిచేసి కొంతమేర వాటిని కొద్దిగా తరిమికొట్టినా, ఆతర్వాత మళ్లీ శత్రుపక్షపు టాంకుల ధాటికి నిలవలేక వెనక్కు తగ్గిపోయినై మున్ముందుగా ఉత్తర కొరియన్ల టాంకులను శతఘ్నిదళాలను తుడిచివేయవలసింది గా అమెరికన్ బాంబరుదళాలకు ఉత్తర్వు చేయబడుతుందని తెలుస్తున్నది

దక్షిణ కొరియన్లకు ప్రస్తుతం పోరాట విమానాలు లేదనే చెప్పవచ్చును వాళ్ళ చేతులో చివరికి విమాన విధ్వంసక శతఘ్నీ కూడా సుచ్చుకైనాలేదు

దక్షిణకొరియా సేనల, ఎదురు దాడులు

టోకియో, జూన్ 27. సేవూల్ మీదికి ముంచెత్తు కొస్తున్న శత్రుసేనా వాహినులను తిరుగగొట్టడానికి దక్షిణ కొరియా సైన్యాలు తమ యావచ్ఛక్తితో బ్రహ్మాండమైన ఎదురు దాడి జరిపినవి, కాని ఆ ప్రయత్నాన్ని ప్రతిహతం చేసి ఉత్తర కొరియన్ సైన్యాలు భారీ టాంకులతో ఈ వేళ మళ్ళీ తెరలు తెరలుగా రాజధానిమీదికి కమ్ముకొని రావటం మొదలు పెట్టినై ఊరికి ఉత్తరంగా కొద్ది మైళ్ల దూరంలో ఇరువాగుల సైన్యాల మధ్య సంకుల సమరం జరుగుతూ ఉంటే, పైన ఆకాశంలో రష్యన్ అమెరికన్ విమానాలు ఒకదానొకటి డీకొని కిందామీదా పడుతూ హోరాహోరీగా పోరాడుకోటం మొదలుపెట్టినై విమానపు మోతలతోను శతఘ్నుల కాల్పులతోను నగరం దద్దరిల్లి పోతున్నది శత్రుపక్ష శతఘ్నుల ధాటికి నగరాన్ని సంరక్షిస్తున్న సైన్యాలు నిలవలేక మెలమెల్లగా వెనక్కు తగ్గుతున్నయ్

కమ్యూనిస్టులు దక్షిణకొరియా మీద కి దండయాత్ర ప్రారంభించి ఇప్పటికి సరిగ్గా 8 రోజులైనది

సేవూల్‌నుంచి అమెరికన్ పౌరులను విమానాలమీద తరలించుకొని వస్తుండగా, రష్యన్ యాక్ విమానాలు అడ్డవచ్చినవనీ, అమెరికన్ ఫైటర్ విమానా లప్పుడు ఎదురు దాడి జరిపి వాటిలో వాళ్లింటిని కూల్చివేసినవనీ, జపానులోని అమెరికన్ పేజాని జనరల్ జేగాన్ మెకార్థర్ ఈ వేళ ప్రకటించాడు సేవూల్ సమీపంలోఉన్న కింపూ విమానాశ్రయంపద్ద ఈ వేళ పెకువజామున ఇంకో మాడు రష్యన్ విమానాలు కొరియన్ల చేత కూల్చివేయబడినవని తెలుస్తున్నది. జయాపజయాలు త్రాసులో ఒకవైపునుంచి ఒకవైపుకు మొగ్గుతూ నగరం ఏ నిముషాన పడిపోతుందో అన్నట్లున్నప్పటికీ, వయోవృద్ధుడైన దక్షిణకొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ ఆయన మంత్రివర్గమూ తమ యథాసాధ్యాలకు

కాందిశీకుల ఆస్తి సమస్యపై ఇండియాపాకిస్థాన్లఒడంబడిక

న్యూఢిల్లీ జూన్ 28 కాందిశీకుల చరాస్తి సమస్యపై ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వప్రతినిధులమధ్య యీ ఉదయం పరిపూర్ణమైన ఒడంబడిక కుదిరింది కాందిశీకులు తమ తాలూకు, నగదు, విలువైన ఆభరణాలు, సేలమాళిగలలో దాచిపెట్టుకొన్న అమూల్యమైన వస్తువులు మొదలగు చరాస్తిని యథేచ్ఛగా తీసుకొని వెళ్ళవచ్చును

అయ్యంగార్, మహబూద్దీన్ సంప్రదింపులు ఫలప్రదమై ఒడంబడిక కుదిరింది ఒడంబడిక వివరాలను తెలుపుతూ సాయంకాలం అధికారపుప్రకటన ఢిల్లీకరాచి నగరాలనుంచి ఒకేసారి వెలువడవచ్చు

కొరియా పరిస్థితి గురించి ఇండియాప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ జూన్ 28 కొరియా పరిస్థితిని గురించి ఇండియా విదేశాంగశాఖ అత్యవసర మూలోచన జరుపుతున్నట్లు నేడిక్కడి అధికారయంత్రంగా తెలుపబడింది

ప్రత్యేక కాబినెటు సమావేశం అయిన తరువాతనే ఇండియా ప్రభుత్వ వైఖరి ప్రకటించబడుతుంది. కాని కాబినెటు సమావేశం ఎప్పుడు జరిగేదీ ఇంకా తెలీదు

"మద్రాసు కాంగ్రెసు తగాదాలో వర్కింగు కమిటీ గట్టిచర్య గైకొనాలి"

కాంగ్రెసు అధ్యక్షులకు కౌశిక్ గారి నివేదిక

చెన్నపట్నం, జూన్ 28 కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి కాంగ్రెసువ్యవస్థా కార్యదర్శి కౌశిక్ గారు మద్రాసు ఆంధ్రకాంగ్రెసు జాబితాలలో జరిగిన కృత్రిమ వ్యాపారమునంతనూ తెలియజేయుచూ ఇట్టి కళ్ళలనును శోధనము చేసి, సుస్థిరమైన పునాదులపై కాంగ్రెసు సంస్థను నిర్మించినగాని కాంగ్రెసుకు శ్రేయము లేదని తమ నివేదికలో నివేదించినటుల తెలియుచున్నది. 100 కి 60 వంతులు పైగా పేర్లు మోసముగా వ్రాయబడినవనియు ఇట్టి జాబితాలతో ఎన్నికలు జరిపి ప్రయోజనము ఉండదనియు కౌశిక్ గారు తెలిపినటుల తెలియుచున్నది

కౌశిక్ గారు ఆంధ్రకాంగ్రెసు జాబితాలతో ఎన్నికలు జరిపి ప్రయోజనము ఉండదనియు కౌశిక్ గారు తెలిపినటుల తెలియుచున్నది

రాజాలోయే వర్కింగుకమిటీ సమావేశంలో మద్రాసు కాంగ్రెసు ఓటర్ల జాబితాల తగాదా కౌశిక్ గారి నివేదిక చర్చకు రాగలదని అభిజ్ఞులు తెలుపుచున్నారు

డా॥ పట్టాభి, సాంబమూర్తి సంప్రదింపులు

చెన్నపట్నం, జూన్ 28 మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెసు సంఘాధ్యక్షులు బులుసు సాంబమూర్తిగారు నిన్నమ కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని దర్శించిరి

మద్రాసు కాంగ్రెసు తగాదాలు, కాంగ్రెసు వాదులలో సామరస్యము నెలకొల్పవలసిన అవసరమును ఉభయులూ చర్చించినటుల తెలియుచున్నది

దర్శించిరి

మద్రాసు కాంగ్రెసు తగాదాలో జరిగిన కృత్రిమ వ్యాపారమునంతనూ తెలియజేయుచూ ఇట్టి కళ్ళలనును శోధనము చేసి, సుస్థిరమైన పునాదులపై కాంగ్రెసు సంస్థను నిర్మించినగాని కాంగ్రెసుకు శ్రేయము లేదని తమ నివేదికలో నివేదించినటుల తెలియుచున్నది. 100 కి 60 వంతులు పైగా పేర్లు మోసముగా వ్రాయబడినవనియు ఇట్టి జాబితాలతో ఎన్నికలు జరిపి ప్రయోజనము ఉండదనియు కౌశిక్ గారు తెలిపినటుల తెలియుచున్నది

అంటిపెట్టుకొని నగరంలోనే ఇంకా నిలిచి ఉన్నారు ఉత్తరకొరియన్ సైన్యాలు 12 మైళ్లు వెనక్కు తరిమివేయబడినవని వార్త వచ్చినమీదట నగరంనుంచి తరలిపోవాలన్న ఆలోచనను సాంతం విరమించుకున్నారు సేవూల్ ప్రాంతంలోని అమెరికన్ పౌరులందర్నీ ఈ రాత్రిలోగా జపానుకు సురక్షితంగా ఉపసంహరించడ మైనదని టోకియోలోని అమెరికన్ సైనిక కార్యాలయం ప్రకటించింది దక్షిణకొరియన్ సైనికులు నగర వీధులనుండా పాటలు పాడుకుంటూ వెళ్తూ మంచి ఉల్లాసంగా కన్పించారనీ, నిరుత్సాహంగా దిగులుగాని ఎవ్వరిలోను లీలగా సైనా గోచరించలేదనీ, టోకియోనుంచి వచ్చిన అమెరికన్ కాందిశీకులు చెప్పారు.

జనరల్ మెకార్థర్ జారీచేసిన ప్రకటన ఇలా ఉంది: "సేవూల్ పడిపోయిందన్న వదంతి అతిశయోక్తి, ఉత్తర కొరియన్లు హఠాత్తుగా ప్రారంభించిన ఈ దండయాత్రవల్ల గుండెలుచెదరి భయస్థులు కొందరు ఈ పుకారులు పుట్టించి ఉంటారు. ఇలాంటి సమయంలో ఇటువంటి వదంతులు బయలు దేరడం ఆశ్చర్యంకాదు. సేవూల్ సివార్లలో కనిపించిన టాంకులు చెదురువాటుగా వచ్చినవే కాని ఉమ్మడిగా వచ్చిన టాంకు దళంగా కనిపించదు

అమెరికన్ రాయబార కార్యాలయోద్యోగులుగాని సైనిక సలహా సంఘసభ్యులుగాని సేవూల్‌ను ఇంకా విడిపెట్టి పోలేదు దక్షిణ కొరియా ప్రభుత్వం సేవూల్‌నుంచి ఉపసంహరించు కున్నట్లు ఇంతకుముందు వచ్చినవార్త నిరాధారంగా కనిపిస్తుంది"

ఐక్యరాజ్యసమితి కొరియా కమిషన్ సభ్యులు నిబ్బందితోసహా గతరాత్రి కొరియానుంచి జపానుకు తరలిపోయినారు అమెరికన్లు విదేశీయులు కలిసి మొత్తం 3 వేల మందిదాకా కొరియానుంచి ఉపసంహరించబడవలసి ఉన్నదని తెలుస్తున్నది.

దక్షిణకొరియా సైన్యాలకు ఆయుధాలు మందుగుండు సామగ్రి తక్షణమే పంపిణీ చేయవలసిందని టోకియోలోని కొరియా ప్రతినిధి కిమ్ యంగ్‌జూ ఈ వేళ ఉద్విగ్నంగా అధికారులకు మొరపెట్టుకున్నాడు. సేవూల్‌లో ప్రభుత్వాధికారులతో మాట్లాడడానికి ఎప్పుడు ఫోనుతీసినా "ఆయుధాలు ఎప్పుడుపంపిస్తయ్ పనవలలో ఇంకా ఎక్కించారా లేదా" అనే వాళ్ళనోట వినబడే మొదటి ప్రశ్న అనీ, వాళ్లు ఆయుధాలకోసం ఎంత ఆదుర్దాగా ఎదురు చేస్తున్నదీ దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చునని ఆయన అన్నాడు.

యుద్ధరంగంలో అమెరికన్ దక్షిణ కొరియన్ సైన్యాలు నిర్భీకంగా పోరాడు తున్నవని వాషింగ్టన్ లోని అమెరికన్ సైనికాధికారి ఒకడు అన్నాడు. భయపడి వెనక్కు తగ్గడం గాని నిరుత్సాహపడి పారిపోవడంగాని ఇంత వరకు ఎక్కడా జరిగినట్లు వార్తరాలేదు సేవూల్ ప్రాంతంలో పోరాడుతున్న సైన్యాలకు సహాయంగా దక్షిణ కొరియా నుంచి రెండు పంటాలాలు ఉంకించబడినవని విని వాషింగ్టన్ అధికారులు కొంచెం ధైర్యపడినట్లుగా ఉన్నారు

కొరియా ద్వీపకల్పానికి ఆగ్నేయకొసన ఉన్న పూసాన్‌కు ఈశాన్యంగా 45 మైళ్ళ దూరంలో 1000 మంది ఉత్తర కొరియన్ సైనికులు ఓడలమీద దిగారన్నవార్త అధికారరీత్యా ధ్రువపరచబడింది దక్షిణ కొరియాలోఉన్న ప్రధాన రేవుపట్టణాలలో పుసాన్ ఒకటి పుసాన్‌కు ఈశాన్యం గాదిగిన ఈ ఉత్తర కొరియన్ సైనిక పటాలాన్ని ఎదుర్కొటానికి పుసాన్‌నుంచి దక్షిణ కొరియన్ సైన్యాలు వెంటనే బయలుదేరి

చెన్నపట్నానికి భట్టుగారి రాక

చెన్నపట్నం, జూన్ 28: ఆంధ్రకాంగ్రెసు పంచాయితీ తగాదాల పరిష్కర్త గోకులభాయ్ భట్టుగారు నిన్న ఉదయం ఢిల్లీనుంచి విమానంలో మద్రాసులోదిగి గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో బెజవాడవెళ్లిపోయిరి భట్టుగారు వచ్చుచున్నారన్న వార్త కౌశిక్ గారు తెలుసుకొని ప్రయాణమును విరమించుకొనిరి

నిన్నఉదయం కౌశిక్‌గారు విమానాశ్రయము వద్దకువెళ్ళిభట్టుగారికి స్వాగతమిచ్చిరి చెన్నపట్నంలో జరిగిన కాంగ్రెసు పంచాయితీ జాబితాల గందరగోళమునంతనూ వారికరుకపరచి, ఏ సందర్భమున ఎన్నికల వాయిదా జేసేనదీ వారికి వివరించిరి ఉభయులూ కలసి కాంగ్రెసు అధ్యక్షులు భోగరాజుపట్టాభి సీతారామయ్యగారి దర్శనమునకు వెళ్ళగా వారు గృహమున లేనందున వారి దర్శనము కాలేదు భట్టుగారు కొంత తడవు తమబంధువులతో కాలుగడపి ఎక్స్‌ప్రెస్‌లో బెజవాడ వెళ్ళిరి

కాంగ్రెసు పంచాయితీ ప్రాథమిక సభ్యత్వ తగాదాలు ఇంకా కొన్ని తీరవలసి ఉన్నందున, వాటిని తీర్చు బాధ్యత భట్టుగారిపై ఉన్నందున భట్టుగారు మరల బెజవాడ ప్రయాణము పెట్టుకొనిరి

ఆంధ్రఎన్నికలు భట్ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

డా పుచ్చాయనీ, అన్నిటిలో అగ్రస్థానం పశ్చిమబెంగాల్‌దనీ భట్ నవ్వుతూఅన్నారు అయితే, ఆంధ్రప్రాంతం

శ్రీ లక్ష్మీ విలాస్
కాఫీ హోటల్
కూపన్లు
14 ఆగస్టు 1950 వరకు చెల్లును
ప్రొప్రయిటరు
ఇన్నమూరి వెంచయ్య,
రాజమండ్రి.

ఉద్యోగం లేకుండ వున్నారా?
రు. 50,000
కావలెను మంచి జీతం, కమిషన్, ప్రయాణం ఖర్చులమీద, ఫౌంటెన్ కలాలు, రిస్టువాచీలు, ప్లాస్టిక్ సామానులు అమ్మటానికి ఏజంట్లు కావలెను కాంపిల్సుకు, పరతులకు వ్రాయండి
Bansal Brothers,
Bara, Kothi Mem (A P M) Delhi

The modern DENTIFRICE
మీ దంతములకు చిగుళ్లకు మిక్కిలి ఆదరణైన ఆరోగ్యవరతులమీద గ్యారంటీగా తయారుచేయబడినవరకు మైనదేను
Neem TOOTH PASTE
నీం టూత్ పేస్టు
దీనిలో వేపశ్రేష్ఠయొక్క గుణములు చేరియున్నవి ఇది చిగుళ్లనుగట్టివరచి దంతములను తెల్లగా చేయును
మద్రాసు ఆఫీసు: 5/149 ద్రాక్షారామ మద్రాసు.
A CALCHEMICO PRODUCT

ఘనసారచందిని
ఎరుపు తెలుపు వసిమి. చుడుకుగల స్త్రీల కనుమవ్యాధులను ఖండించును సీసా రు 2 4 అనుపానమునకు చందిని అత్తరు సీసా రు 1 పోస్టేజి ప్రత్యేకం వి కే ఏ అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం పెరిదేవి నెల్లూరుజిల్లా

హైద్రాబాద్‌లో 8 పెద్దపట్టణాలకు మంచినీటి సప్లయి

పురపాలకసంఘాలు ఋణం చెయ్యాలని ఫూల్‌చంద్ గాంధిగారి వివరణ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

హైద్రాబాద్, జూన్ 27 సంస్థానంలో దాదాపు ఎనిమిది పెద్దపట్టణాలకు మంచినీటి సప్లయి లేదు అని ఫూల్‌చంద్ గాంధి గారు నేడు చెప్పారు తగినంత ధనంలేకపోవుటవలన యీపనులను చేయించటానికి వీలులేకపోయిందన్నారు అందుచేమంచినీటిసప్లయి లేని మునిసిపాలిటీలు యీపనులను పూర్తిచేయుటకు ఋణములు చేయవలసిందని ప్రోత్సహించుచుకునిశ్చయించినామనికూడ ఆయనఅన్నారు లాతూరు పట్టణానికి మంచినీటిసప్లయి కొరకు, ఆ పట్టణప్రజలను దాదాపు 8 లక్షల రూపాయలు ఋణంచేయుటకు ప్రోత్సహించినామని అన్నారు

వరంగల్‌లో ఇద్దరు సిపాయిల అరెస్టు

వరంగల్, జూన్ 26 గత రాత్రి వరంగల్ కోటలోని ఒక మస్లింగృహంలో మామూనూరు మిలటరీ క్యాంపుకు చెందిన యిరువురు సిపాయిలు ప్రవేశించగా ఆ యింటి వారి గోలనువిని గ్రామస్థులు పోలీసువారి సహాయంతో పట్టుకొన్నారు తరువాత వీరిని నాకా గొనిపోవుచుండగా, పోలీసుల నుండితప్పించుకొని పారిపోయి గ్రామస్థులకు తిరిగి పట్టుబడినారు పోలీసు సబుయిన్‌స్పెక్టర్ చంద్రమౌళీశ్వరరావుగారు వీరిని మామూనూర్ సైనికదళాధికారులకు అప్పగించిరి వీరు కోర్టుమార్షల్ చేయబడిరని, వీరి విచారణ యీ వారంలోనే జరుగుతుందనీ తెలుస్తున్నది

మూడుదినముల క్రిందట పట్టుబడిన కాళాగాడు అనదొంగ అపహరించినాడని తెల్పబడిన లూటీ ఆస్తినుండి తు॥ 11 బంగారం స్థానిక దుకాణదారునుండి జప్తుచేశారు ఈ బంగారం రతన్‌సింగు అనువానిద్వారా పైగజదొంగ అమ్మించెనట పోలీసు యిన్‌స్పెక్టర్ చంద్రమౌళీశ్వర రావుగారు యింకా, దర్యాప్తు జరుపుతున్నారు

సికింద రాబాదు సవ్యకళాసమితి

సికింద్రాబాదు జూన్ 24 ఈ నెల 22 వ కళాభిమానులు అయిన కొందరు పురవాసులు ఇక్కడ సవ్యకళాసమితిని స్థాపించారు సర్వతోముఖ లలితకళాభివృద్ధియే ఈ సమితి ముఖ్యాశయము

ఈ సందర్భంలో శ్రీ సూర్యనారాయణ శర్మగారు ప్రార్థనాగీతములు పాడిరి సమితి నాశీర్వదింపుచు కవి పండితులయిన భట్టిప్రోలు జయరామారావుగారు తమ కవితాగానము చేసిరి

ఈ సమాశేశము తేనీటి విందుతోను, ఇతరకవుల కావ్యగానముతోను, పురప్రముఖుల ఆశీర్వాదములతోను విజయవంతముగా ముగింపబడినది.

"ఇండియా అగ్రగణ్యదేశం కావాలంటే వయోజనవిద్య పెంపొందాలి"

హైద్రాబాద్‌లో వయోజనవిద్యా ఉపాధ్యాయుల శిక్షణతరగతి ప్రారంభిస్తూ ప్రధానన్యాయమూర్తి ఉద్బోధ

హైద్రాబాదు, జూన్ 27 ఆంధ్రసారస్వత పరిషత్తు అధ్వర్యాన వయోజనవిద్యా ఉపాధ్యాయుల శిక్షణతరగతులు ఇక్కడ రెడ్డిహాస్టలులో నడుపబడుతున్నవి ఇందులో మొత్తం 95 మంది శిక్షణ పొందుతున్నారు వీరిలో 83 గురు తెలంగాణా జిల్లాలనుండి వచ్చినవారు వీరొక వారంరోజులపాటు ప్రముఖ యోజనవిద్యా నిపుణులయిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావు రిడరెండ్ కె ప్రకాశం, పాతూరి నాగభూషణం గార్లనుండి శిక్షణపొందుతారు

తరగతిని హైదరాబాదు ప్రధానన్యాయమూర్తి రామచంద్రనాయక్ ప్రారంభించారు

"నూటికి 10 మంది విద్యావంతులతో మన దేశం అగ్రగణ్యదేశం కాజాలదు మన దేశం లో ఇన్నికక్షులు తగాదాలు ఉండటానికి కారణం అజ్ఞానవ్యాప్తియే మహాసంస్కృతికి నిలయమైన తెలంగాణా, మహాత్మా గాంధీ అడుగుజాడల్లోనడిచిన ఆంధ్రదేశం ఇప్పుడు దౌర్జన్య హింసాకాండకు ఎల్లా రంగాలయినవా అని నే నాశ్చర్య పోతున్నాను తెలంగాణాలో ప్రజలుబీదవారని, భూస్వాముల దోపిడికి గురిఅవుతున్నారని నాకు తెలుసు కాని ఇదంతా విదేశీప్రభుత్వ పరిపాలనా ఫలితం ఇప్పుడు ఇండియా స్వతంత్రమైనది ప్రజలను విద్యావంతులనుచేయు బలసిన బాధ్యత ఉపాధ్యాయులపై వున్నది తక్షణంజరగాలంటే ఏదీకుదరదు

ఆంధ్రసారస్వత పరిషత్తుచేసేపని ప్రశంసనీయంగా ఉన్నది. పరిషత్తు ప్రకటించేపుస్తకాలు ప్రజలకుమార్గదర్శకాలుగా ఉండగలవని భావిస్తున్నాను" అని ప్రధానన్యాయమూర్తి ప్రసంగించారు

మాడపాటి హనుమంతరావుగారి సేవా ప్రశంస

కార్మికశాఖామంత్రి వి వి రాజుగారు మాట్లాడుతూ, తెలంగాణాలో సాంఘిక సాంస్కృతిక, విద్యారంగాల్లో మాడపాటి హనుమంతరావుగారి నిస్వార్థసేవను ప్రశంసించారు ఆయనఉనికియే విజయాపాదకమనీ, ప్రజల్లో పృథగ్భావములు తున్నా ప్రజాహితకరమైనదిగా ఆయన కాసక్తి పెరుగుతున్నదనీ రాజుగారన్నారు పెద్దలు గతించగానే నాయకత్వం వహించగల వన్నలు లేనందుకు మంత్రిగారు విచారించారు గీసంస్థను మొదలు పెడదామన్నా "డబ్బుఎల్లా" అనుకోవటం మనకు మామూలనీ ఇప్పుడు ప్రభుత్వంలో నలుగురు ప్రజాప్రతినిధి మంత్రులున్నారు గనుక ప్రజలు వారిని ఉపయోగించుకోవాలనీ చెబుతూ మంత్రిగారు ఉపన్యాసంచాలించారు

మాడపాటి హనుమంతరావు, సర్వీసు కమీషను సభ్యుడు టి వీరభద్రుడుగార్లుకూడా ఉపన్యసించారు

ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు పర్సా వెంకటేశ్వరరావుగార్లు మాట్లాడుతూ, వయోజన ఓటింగు హక్కు వచ్చిన తర్వాత వయోజనులను విద్యావంతులను చేయవలసిన అవసరమెక్కువైనదనీ చెప్పారు

పరిషత్తు జాయింటు కార్యదర్శి జి రామకృష్ణశర్మగారు నివేదిక చదివారు పులిజాల హనుమంతరావుగారి వందనాలతో సభ ముగిసింది (స్వ వి)

హైద్రాబాద్ ప్రభుత్వంలో కాంగ్రెస్‌మంత్రుల ముందంజ

ప్రత్యేకరైలు పెట్టెల్లో ప్రయాణానికిస్వస్తి

హైద్రాబాద్, జూన్ 27 హైద్రాబాద్ మంత్రులు సంస్థాన పర్యటన సందర్భంలో ప్రత్యేకపు మొదటి తరగతి రైలు పెట్టెలలో ప్రయాణంచెయ్యటం ఆచారంగా వస్తున్నది ప్రస్తుత కాంగ్రెస్ మంత్రులు యీ ఆచారానికి స్వస్తిచెప్పారు ఈ విషయంలో యిదమిద్ధమైన విధానం అంటూ ఏదీ నిర్ణయం కాలేదు కాని, కాంగ్రెస్ మంత్రులు తమ పర్యటనలలో మొదటి తరగతి ప్రత్యేకపు పెట్టెలలో ప్రయాణం చేయటంద్వారా సంస్థానం డబ్బును ఖర్చుచేయటం అవసరమని అభిప్రాయపడినారని అధికార ప్రతినిధి ఒకరు నేడు అన్నారు సంస్థాన మంత్రులు తమ పర్యటనలకు ప్రత్యేకపు రైలు పెట్టెలను ఉపయోగించటంవల్ల గత 16 మాసాలలోని కొన్ని లక్షల రూపాయలు ఖర్చుఅయినవి

హైద్రాబాద్‌కు 20 వేల టన్నుల గోధుమలు కేటాయింపు

కేంద్రంనుంచి త్వరలో పదివేల టన్నులు వచ్చేసూచన

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

హైద్రాబాద్, జూన్ 27 భారతప్రభుత్వం హైద్రాబాద్‌కు 20 వేల టన్నుల గోధుమలు ప్రత్యేకించింది ఇందులో పదివేల టన్నులు త్వరలో హైద్రాబాద్ చేరగలవు ఈ విషయాన్ని ప్రకటిస్తూ, సంస్థాన ఆహారశాఖ ఉన్నతోద్యోగి ఒకరు నేడు, హైద్రాబాద్ సంస్థానంలో రెండుమూడు జిల్లాలలో మినహాగా ఆహారపరిస్థితి సంతృప్తికరంగానున్నదని అన్నారు

జిల్లాలలో ఒక గ్రామాన్నుండి ఇంకొక గ్రామానికి ఆహారధాన్యాలు రవాణాచెయ్యరాదని లోగడ అమలుజరుపబడిన నిషేధాన్ని ఆహారశాఖామంత్రి పండిట్ విజాయకరావు విద్యాలంకార్ గారు సడలించటం వలన సంస్థానంలోని కల్లోలప్రాంతాలలో ఆహారపరిస్థితిచాలవరకు బాగుపడింది లెవీపద్ధతి సక్రమంగా అనులు జరగటంలేదని అనదికారులు చేసిన విజ్ఞప్తులను ఆహారశాఖామంత్రి శ్రద్ధతో పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది

ఆరుగురు వ్యక్తులపై నిషేధాజ్ఞలు రద్దు

సికింద్రాబాదు, జూన్ 26 నాందేడు జిల్లా పౌరపరిపాలకుడు ఆరుగురవ్యక్తులపై జారీచేసిన నిషేధాజ్ఞలు రద్దుచేయబడినవి

ప్రజారక్షణ చట్టంక్రింద జగన్నాథరావు శిండే(పతోరా) బి పి శర్మ(ఔరంగాబాదు) తులసీరాంజాధవ్ (బొంబాయి) శివాజీరావులూ మోతి (మెమినాబాదు) తులసీరాంలోమోతి (మెమినాబాదు) గోపాలరావుకాశే (ఔరంగాబాదు) అనువారిపై కొంతకాలంక్రింద ఈ నిషేధాజ్ఞలు జారీచేయబడినవి.

తమ్మిలేరు ప్రాజెక్టు పునఃపరిశీలన

ప్రభుత్వ నిశ్చయం

ఏలూరు, జూన్ 26 పశ్చిమ గోదావరి జిల్లాలోని తమ్మిలేరు ప్రాజెక్టు పరిశోధన తిరిగి కొనసాగించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఇందు నిమిత్తం ఇదివరలో నియమింపబడిన ప్రత్యేక సబ్‌డివిజన్ కొంతకాలం పనిచేసి గత నవంబరులో రద్దుచేయబడింది జూలై మొదటివారములో, ఒక అసిస్టెంటు ఇంజనీర, నల్గురు సూపర్వైజర్లతో ఈ బుడిపి జనపని ప్రారంభిస్తుందనీ లోగడ పరిశోధన చేసిన బి అచ్యుతరామ శర్మగారినే మరల అసిస్టెంటు ఇంజనీరుగా నియమించినారనీ తెలిసింది

తమ్మిలేగ వాగుకు ఏలూరుకు 24 మైళ్లలో వున్న యెంపల్లి గ్రామంద్దద డాముకట్టి ఆ నీటిని కాలువలద్వారా కృష్ణాజిల్లాలో నూజివీడు తిరువూరు తాలూకాలకూ, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు చింతలపూడి తాలూకాలకూ తీసుకుపోయి సుమారు 25 000 ఎకరములు సాగుక్రిందకు తేవడం ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఉద్దేశం (స్వ వి)

కులనిష్పత్తి అనుసరించి కాలేజీలలో ప్రవేశం

సీనియర్ అడ్వకేటు జడ్జికి లేఖ వ్రాయుటగూర్చి న్యాయమూర్తి అభిప్రాయ ప్రకటన

చెన్నపట్నం, జూన్ 27 ఇంజనీరింగ్ కాలేజీలో కులనిష్పత్తి విధాన మనుసరించి విద్యార్థులను చేర్చుకొనే పద్ధతి మాని అర్హతనుబట్టి ప్రవేశ మివ్వవలెనని డైరెక్షన్ లోరుతూ సి ఆర్ శ్రీనివాసన్ తిరపున హైకోర్టులో దాఖలైన మాండమస్ దరఖాస్తు విచారణ యీ దినం న్యా॥ బషీర్ అహ్మద్ సయ్యద్ గారి ఎదుట విచారణకు వచ్చెను

ఈ దరఖాస్తును వినటానికిముందు న్యా॥ బషీర్ అహ్మద్ సయ్యద్ గారు యీ క్రింది అభిప్రాయములు వెలిబుచ్చిరి

ఇట్టి దరఖాస్తు సందర్భమునే మదరాసు అడ్వకేట్లలో సీనియర్ అడ్వకేటు అయిన శ్రీ వి వి శ్రీనివాసఅయ్యంగారు తనకు ఒక లేఖ వ్రాస్తూ తాను వేరే హోదాలో ఏదో సందర్భములో ఏవో కొన్ని అభిప్రాయాలను వెల్లడించియుండిన కారణమున తన దరఖాస్తును వినరాదని కోరియుండిరి అవిధమైన లేఖ యీ దరఖాస్తు తీసయితం ఉన్నదని నేను అనుకోను ప్రముఖన్యాయవాదికి న్యాయమూర్తికి నేరుగా ఒక సబ్ జుడిస్ వ్యవహారము విషయమై జాబు వ్రాయడం క్రమమనితోచదు అట్టి లేఖ ఆయనవద్ద వ్రాసినవిషయం నేనప్రథమములో మరిచిపోవాలనే ఎంచితిని అయితేఆయన ఆ లేఖను నాకు వ్రాసినసంగతి యితరులకు బహిరంగపరచి యితరులు కూడా జడ్జీల కట్టి జాబులను వ్రాయుటను పురికొల్పునట్లు గాలోలు వ్యవహరించియున్నారు పెద్దవారైన ఆలేఖ జడ్జికి ఆవిధముగా వ్రాయుట యేమాత్రము తగని కార్యము ఇదిఎంతవరకు కోరుధిక్కారముక్రిందకి వచ్చునో తరువాత తేల్చవలసి యుండును ప్రస్తుతానికి ఆయన అరీతిగా వ్రాసి యుండుట యేమాత్రం భావ్యంగా నుండలేదని చెప్పవలసియున్నది అడ్వకేట్లు తమ అభిప్రాయాలేమైననూ బహిరంగ కోర్టులలో చెప్పకోవచ్చుగాని యీ విధముగా తెలుపుట సవ్యం కాదు జడ్జీలలో ప్రతివారికి ప్రజాహిత వ్యవహారములలో ఏదో ఒక విధముగా సంబంధము ఉండవచ్చు అలా అని కోర్టులలో వారిపద్ద పరిష్కారానికి వచ్చే వ్యవహారములను వారు తీసుకోరాదని ఆక్షేపించితే పని జరుగదు న్యాయమూర్తులు తమవద్ద విచారణకు వచ్చే వ్యవహారములను వాదోపవాదములను విసే తీర్పు నివ్వగలరు గాని తమ స్వంత అభిప్రాయాలమీద యేమాత్రం ఆధారపడజాలరు అట్టితెరి న్యాయవాది యీ విధమైన లేఖలు వ్రాయడం యేమాత్రం క్రమంకాదు ఈ విషయాన్ని యింతటితో వదులుచున్నాను"

అడ్వకేటు జనరలు తరపున శ్రీ కే రామవాధకాగారు పిటిషను విచారణను జూలై 10 వ తేదీకి యిట్టి మరొక దరఖాస్తుతోటే వాయిదా వేయవచ్చునని సూచించిరి

ఎటిషనరు తరపున అడ్వకేటు అందుకు తనకెట్టి ఆక్షేపణలేదని అయితే ఇంజనీరింగ్ కాలేజి సెలెక్షను పూర్తిఅయ్యేలోగా దరఖాస్తు విచారణ పూర్తిచేయటానికి వీలగునట్లు ప్రభుత్వంవారు తమ కౌంటరు అఫిడవిట్ సు దాఖలుచేయవలసినట్లు ఉత్తరవు చేయమని కోరిరి

దరఖాస్తు దాఖలైన సంగతి నోటీసు అడ్వకేటు జనరలుకు జూన్ 26 వ తేదీనే అందినదని అందువల్ల కొంతకాలంవరకు కావలసియున్నదని శ్రీ రామవాధకాగారు అనిరి

మంత్రిగారి రేడియో ప్రసంగం

ఈ విషయం సబ్‌జుడిస్‌గా నుండగా విద్యామంత్రి రేడియోలో ప్రసంగం గావించినారని ఎటిషనరు అడ్వకేటు తెలియజేసెను

జస్టిస్ ఈ దరఖాస్తులోని విషయము గూర్చియేనా?

అడ్వకేటు ఈ దరఖాస్తుకు సంబంధించిన విషయముమీద కాకపోయినను యిందులోని యిష్యూలనుగూర్చియే ప్రసంగం జరిగెను

అడ్వకేటు ఆ సంగతిగూర్చి యీ సమయంలో ఆక్షేపణ తెలుపజాలేదని ప్రభుత్వము యిదివరకే యీ విషయమై ఒక నిర్ణయానికి వచ్చియుండే సంగతిమాత్రం దీనివల్ల తెలుస్తున్నదని అందువల్ల ప్రభుత్వము కౌంటర్ అఫిడవిట్‌ను తొందరగా దాఖలు చేయునట్లు ఆజ్ఞాపించవచ్చునని విన్నవించిరి

అడ్వకేటు జనరలు తరపున వాయిదా కోరబడినందున ప్రభుత్వం వారి కౌంటరు దాఖలు చేయటానికి జూలై 7 వ తేదీవరకు న్యాయమూర్తి గడువొసగిరి మాండమస్ దరఖాస్తు విచారణ జూలై 10 వ తేదీనాటికి వాయిదా వేసి ప్రధాన న్యాయమూర్తిని నిర్ణయించే ప్రకారం ఫుల్ బెంచికి వదిలివేసిరి

హైద్రాబాదు కార్మికక్షేమ ఉద్యోగుల సమావేశం

సికింద్రాబాదు జూన్ 27 హైదరాబాదులో కార్మికక్షేమోద్యోగుల సమావేశంజూలై 8 న కార్మికమంత్రి వి బి రాజుగారి అధ్యక్షతన జరుగుతుంది. కార్మికక్షేమ పథకాలను చర్చించటమేకాక సంస్థానకార్మికులకు గృహసౌకర్యనిర్మాణాపథకాలను, ఈతోటి జీవన కేవలం కాగితంమీద మాత్రమే ఆగిపోయిన వివిధ కార్మిక సౌకర్య పథకాలనుకూడా వారు చర్చిస్తారు

గొరంత పనులు కొండంత భారమగునప్పుడు

సమపోషణకై సరిచూచుకొనుటకు ఆలస్యం చేయవద్దు

నిరంతరపు అలసట పుష్టమగా గమనించదగిన నిస్సత్తువ మీ ఆరోగ్యము సరిగా లేదని సూచించును ఈనాడు మన దేశమును బలిష్టముగను, పరిసంపదలతో తులతూగునట్లుగను చేయుటకు మీకు తక్కువని ఆరోగ్యము అధికమైన శక్తి అవసరము— అందులకు మనము తిను ఆహారమునందు దేహపుష్టిని శక్తిని కల్గించుటకు పోషక పదార్థములు సమమైన పాళ్లలో నుండవలయును

కాని తరచుగా నిత్యాహారము మనకు అట్టి సమపోషణము ఇచ్చుటలేదు. దానియందలి ఈ కొరతలను పింపుటకై అదనపు పోషణ అవసరమైనప్పుడు డాక్టర్లు హార్లిక్స్‌ను సిఫారసు చేయుచున్నారు ఏలనన అందు పాలియొక్క సంపూర్ణ దేహపుష్టి విద్యుగుణము అధికమైన శక్తినిచ్చు ఇతర పోషక పదార్థములు ఉన్నవి శ్రేష్ఠమైన పూర్తిమీగడగల ఆవు పాలు అధికమైన గోధుమ మాల్టు చేయదడిన బార్లీలయందలి పోషక పదార్థములతో హార్లిక్స్ తయారు చేయబడినది. హార్లిక్స్ నాటికి మారు పాళ్ల పోషణ

హార్లిక్స్
అత్యావశ్య పోషణకు



Copyright Horlicks Ltd. HL. 2381


నిత్యకృత్యపు పనిముట్లు
జార్జి బట్లర్ అండ్ కో,
షెఫీల్డు - ఇంగ్లండు
తయారుచేసినవి
రేజర్లు
చురుకైన ప్రశస్తమైన షెఫీల్డు ఉక్కుతో చేయబడిన హాలో గ్రౌండ్ రేజరు వల్లటి హాండిలు ఒక్కొకటి రు. 12/8/
జేబు చాకులు
పూర్తిగా ఉక్కువి రెండు బ్లేడ్లు తెరిచేందుకు, మడిచేందుకు రింగు అమర్చబడినవి ఒక్కొకటి రు 8/8/
ఎం ఆర్ & సన్సు లిమిటెడ్,
మదరాసు అండ్ ఉదకమండలం

Zam Buk
నొప్పులను, బాధలను
వాపులను జాంబక్
త్వరగా పారద్రోలును


చర్మము లోపికి చొచ్చుకొనిపోయి
శమనవరచు జాంబక్‌లో రిపైనచేసిన ఔషధతైలము ఖరీదు అవి కంఠరమాలి నొప్పులను వాపులను బాధపెట్టు పాదములను శమనవరచును చర్మవ్యాధులు గాయములు కొట్టలు కాలిదు వుండ్లు కీటకముల కాట్లు మూలవ్యాధి మున్నగువాటికి గూడ జాంబక్ అద్భుతముగా గుణ మిచ్చును ఇందులో అంతువుల క్రొవ్వు లేదని గ్యారంటీ యివ్వబడును
జాంబక్ - ప్రపంచములో గొప్ప చర్మతైలము
ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, సైనియప్ప బాయర్ వీధి, మదరాసు.

Gram "GOELFRIEND" ఫోన్ 31449
"ఈ దివ్యతరుణము నుపయోగించుకొనండి"
వెండి బంగారం, విత్తనములు మొదలైనవాటి రెడీ, ఫార్వార్డు వ్యాపారం గురించి అనుకూలమైన మా వ్యాపార పరతులకు వ్రాయండి. మేము కిరానా, సబ్బులు, కత్తులు మొదలైన సామానులు సప్లయి చేయుదుము
GOEL BROTHERS & Co, LIMITED,
General Suppliers & Commission Agents,
Navsari Chambers Hornby Road Fort Bombay 1

భోజన సమయమున పంజాబీలకు రుచికరమగునది
భలే పకోడి

టీ సమయమున అఖిల భారతీయులకు రుచికరమగునది
పార్లేవారి గ్లూకో బిస్కత్తులు
అఖిల జాతియైక్యతకు ఆకర్షణైక నిదర్శనము

25 ఏండ్ల సేవ
విశ్వాసము, అభ్యుదయముగల యోగక్షేమముతో ప్రజాభివృద్ధికి చేకూరిన గమనీయాభివృద్ధి ప్రజా విశ్వాసాన్ని దూరగాని 'ఆంధ్రా యంత్రి పాలసీ' వార్షికలో పమ్మకాన్ని అందర్శింది ప్రత్యేక వసాంధి, విశాయతీగం కొద్ది పెద్దకంపెనీలో తుదాతు, 'ఆంధ్రా' సమాపమైనది.
స్వల్ప ప్రీమియమ్ రేట్లు మరియైన పాలసీ పరతులు మీ వ్యక్తిగత అవసరాలకు అనువు గా ప్రమాదపైన ఇన్సూరెన్సు ప్రణాళిక మొదలయిన అతిశయకరమైన ఆంధ్రా పాలసీలు ప్రత్యేక రకము విధానము మీకు కలుగచేస్తుంది.
ఆంధ్రా
ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు మచిలీపట్నం
క్రమత వ్యాపారం ... రు 7½ కోట్లు
ఆస్తులు ... రు. 1½ కోట్లకు పైన
నిర్వహింపబడుచున్న వ్యాపారం: జీవితమాంతాగ్ని సముద్రయానము.మోటారు.
శాఖలు: బ్రాంచి: ఆంధ్రాయిన్సూరెన్సు బిల్డింగ్సు, తంబు చెట్టివీధి, మ. టి మద్రాసు
ఇంకను: అనంతపూర్, బెజవాడ; విజయవాడ; చిరంపురం (కంజాం జిల్లా) ఎల్లాపులం; గుంటూరు, సికింద్రాబాద్ (డక్కన్), తిరుచినాపల్లి స్ట్రీట్ వాల్తేరు వగైరా

రేడియో

జూన్ 30 శుక్రవారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7-15 షేక్ హాసన్ సాహెబ్ 8 ఆంగ్లమున వా॥ 8-15 గీతావళి వేదుల నరసింహాచార్య 8-30 కె కామేశ్వరి. మ 1 వాద్య సంగీతం (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 పారంగి నిలయ విద్యార్థులు 2-15 హిందీ పాఠము 4 గానము (రి) సా 5-30 షేక్ హసన్ సాహెబ్ నాగస్వరం 6-ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతావళి వేదుల నరసింహాచార్య 6-30 గ్రామస్థుల కార్యక్రమం సామాన్యునికి ఆర్థికపరిజ్ఞానము ఆర్థిక స్వయం సమృద్ధి ప్రసంగం కె సత్యనారాయణ చూర్ణిక అధ్యాత్మ రామాయణమునుంచి విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 తొలిచూలు కథానిక రచన త్రిపురనేని గోపీచంద్ 7 30 చిత్రి జాణి (రి) 7 45 కాలచక్రము అంతర్జాతీయ వార్తాసమీక్ష గోవాడ నిరీక్షణరావు 8 నోరి నాగభూషణం వయొలిన్ 8-30 కె కామేశ్వరి 9 ఆంగ్లమున వా॥ 9-15 తారాపథం (రి). 9-30 నోరి నాగభూషణం వయొలిన్

మద్రాసు (ఎ)

ఉ॥ 7-30 జానమ్మ జేవిడ్ 8 ఆంగ్లమున వా॥ 8-15 ఉదయ సంగీతం (రి) 8 30 (బి) పలె మ॥ 12-30 సి జయమణి 1 మహిళా మండలి (తమిళమున) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 సినిమాసంగీతం (రి). 2-15 హిందీ పాఠము 2-30 (బి) పలె 4 (బి) పలె 4-30 పాశ్చాత్య సంగీతం (రి) సా॥ 5-30 పి ఎస్ రాజేశ్వరి 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము. (ఆంగ్లమున) 6 20 లాల్‌గుడి డి హరిలాల్యాస్ గీతమంజరి (రి) 7-30 గాన మాలిక (రి) 7-45 జంత్రసమ్మేళనము 8 తమిళరూపకము 8-15 కొత్తమంగళం బి ఎస్ త్రినివాసన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 హిందీ పాఠము 9-45 (బి) పలె

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వా॥ 7-15 చెంబై వైద్యనాథ భాగవతార్ (రి) 7-30 (ఎ) పలె 8-30 వెల్లూర్ టి ఆర్ బి రాఘవులు క్లారినెట్ మ 12 కార్మికుల కార్యక్రమం 12-30 (ఎ) పలె 1-40 సినిమాసంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 వీణ. నిలయవిద్యార్థులు. 2-15 హిందీపాఠము 2-30 డి పంథాపశేశన్ వయొలిన్ 4 పి. లంబోదర భాగవతార్ సా 5-30 (ఎ) పలె 6-20 సాయంసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం సామాన్యునికి ఆర్థికపరిజ్ఞానము, ఆర్థికస్వయంసమృద్ధి ప్రసంగం జె సత్యనారాయణ విశేషాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 తొలిచూలు, కథానిక రచన త్రిపురనేని గోపీచంద్ 7-30 (ఎ) పలె 7-45 కన్నడ ప్రసంగం 8 (ఎ) పలె 9-30 హిందీపాఠము 9-45 శ్రోతలుకోరిన పాటలు (రి)

హైద్రాబాద్

ఉ 7 తె॥ వార్తలు 7-15 డి వెంకటాచారి 7 40 హిందీపాఠము 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 సితార్ పర్ అహిర్ భైరవ్ అబ్దుల్ హాలింజఫర్ ఖాన్ 8-50 వాద్రా మహమ్మద్ యాకూబ్ మ 9-15 సితార్ పర్ భైరవి అబ్దుల్ హాలింజఫర్ ఖాన్ మ 12-30 పి సిక్కి యా న్ (రి) 1 జాతికాకాయ్ (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-50 తెలుగు వా॥ సా 5 కచ్చేపర్ శామ్‌కాపీ కోరాగ్ అబ్దుల్ హాలింజఫర్ ఖాన్ 5-25 గీత్ మహమ్మద్ యాకూబ్ 6 ఆంగ్లమున వా॥ 6 10 స్థానిక ప్రకటనలు 6-20 సితార్ పర్ లో అబ్దుల్ హాలింజఫర్ ఖాన్ 6 30 గ్రామసీమ స్త్రీల కార్యక్రమం పల్లెపాటలు ఇందుమతి 7 తెలుగున వా॥ 7-15 ఉత్తర గోగ్రహణము హరికథా కాలక్షేపం పంచాగ్నుల విశ్వనాథ

నెల్లూరుజిల్లా గ్రామంలో కొట్లాట

ఒకరికి తుపాకిగుండుదెబ్బ పలువురికి గాయాలు

నెల్లూరు, జూన్ 27 ఇక్కడికి 60 మైళ్ల దూరానవున్న గుణమణకలలో రెండు మురాల వారికి సంఘర్షణ జరిగిందనీ, గాలి లక్ష్మీనరసింహం అనే ఆయనకు తుపాకి గుండు దెబ్బ తగిలిందనీ ఇంకా చాలామంది గాయపడ్డారని తెలియవచ్చింది

లక్ష్మీనరసింహాన్ని నెల్లూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వచ్చారు గాయపడ్డ ఆరుగురిని వింజమూరు ఆస్పత్రిలో చేర్చినట్లు తెలిసింది జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటుగార్లు ఆవూరు వెళ్ళారు

భర్తక్షేమం కోరబోయిన స్త్రీ ప్రమాద మరణం

నెల్లూరు జూన్ 27 భర్త ఆరోగ్యం కోసం దేవతకు మొక్కుకోబోయిన ఒక స్త్రీ తానే నుడిగుండంలో చిక్కుకొని చనిపోయినదైనం ఒకటి నేడు తెలియవచ్చింది

నెల్లూరు వాస్తవ్యురాలు సుబ్బరత్నమ్మ తన భర్తకు సుస్తీగా వున్నందున త్వరలో నయం అయేట్లు ప్రార్థించడానికి జొన్నవాడ కామాక్షమ్మగుడికి నిన్న వెళ్లినదట అక్కడ స్నానంచేస్తూ నుడిగుండంలో చిక్కుకొని చనిపోయిందట జొన్నవాడ ఇక్కడికి 5 మైళ్ళలోఉన్న యాత్రాస్థలం అక్కడ ఈ సెలలో ఇది రెండో ప్రమాదం అనికూడా తెలిసింది (స్వ వి)

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 28.

బంగారు - పండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతోసహా రు 76-8-0 పెట్లా బంగారు తులం 116-5-0 మూసబంగారు 11508 0 సీమపండి తులం 100 కి (రెడి) 181 0-0 పండి తులం 1-కి 1-14-6

వేరుసెనగ (531 పౌ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు (పెషీన్ - సేల్సుటాక్సుతో సహా) / కోరమాండల్ రు 195 196 8-0 "కాంకేస్" 198 198-8 0 వేరుసెనగనూనె ఎక్సు పెల్లర్ (ఎవరేజి) బిలో 8% యఫ్ యఫ్ ఎ రు 393, జూలై 396-0-0 నా ఆగస్టు 8% రెడీ రు 396

పెంకాయనూనె (87 పౌన్లు గల పెబ్బా) ఒకటికి క్విలాన్ రు. 37 8-9

— ఆముదం

"నరసరావుపేట"	రు. 280 285
"తిరుపత్తూర్"	రు 270, 275

పంచదార

"నెల్లికుప్పము"	(2 అందరు)	89 7 5
"మన్‌హాలారా" —	(2 అందరు)	92-13-0
"లూహాట్టు"	(2 అందరు)	91-7 9
"పరయా"	(2 అందరు)	91-0-6
"మజ్వలియా" (2 అందరు)		రు 91 13-8

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 27

జూలై	33 44/33 44	
అక్టోబర్	32 79/32 01	
డిసెంబరు	32 68/32 70	
మార్చి	32 70/32 70	
మే	32 63/32 68	
జూలై	32 37/32 38	

అక్టోబర్	డిసెంబర్
మిడ్లింగ్ హాజరు	34 64
అక్టోబరు (గరిష్ఠధర)	33 13
(కనిష్ఠధర)	32,68

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	32 88
నిన్న		33 60
,, ముగింపు	వెల	32 79
నిన్న		33 67

భాగవతిర్ 8-15 ప్రపంచ రాజకీయాలు సమీక్ష 8-30 డి వెంకటాచారి 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9 30 ఉద్గూరూపకము 10-10 ఎస్ ఎల్ ఎస్ శాస్త్రి వయొలిన్

ఫిలింపరిశ్రమపట్ల ప్రభుత్వ విధానం

దక్షిణ భారత ఫిలింవాణిజ్య మండలి అధ్యక్షుని విమర్శ

మదరాసు, జూన్ 26 ప్రభుత్వం ఫిలింపరిశ్రమ పెట్ల పవతితల్లి ప్రేమను చూపుట విరమించాలని ద, భా ఫిలింవాణిజ్యమండలి వార్షిక సమావేశములో నూతనాధ్యక్షుడు శ్రీ హెచ్ యం రెడ్డి విన్నవించిరి

శ్రీ రెడ్డి, శ్రీ టి ఆర్ సుందరం ఫిలింపరిశ్రమలో ప్రభుత్వపన్ను విధానమును విమర్శించిరి

శ్రీ పి వి కృష్ణయ్య ప్రతిపాదించిన 1950/51 బడ్జెటు ప్రతిపాదనలను ఆమోదించిరి

శ్రీ రెడ్డి ఫిలింపరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యలుగురించి చెప్పుచూ పెట్టుబడి లేక పరిశ్రమదెబ్బ తినుచున్నదనిరి డబ్బుగల వాళ్లు పెట్టుబడిపెట్టుటకు ధడుస్తూవున్నారు ఈ స్థితిలో ప్రభుత్వము పన్నులభారము ఎక్కువగావున్నది సాంఘిక ప్రతిబంధకముల పల్ల మేధావంతులు, సమర్థులు పరిశ్రమలోనికి వచ్చుటలేదనిరి

సెన్సారింగ్ గూర్చి మాట్లాడుచూ జిల్లా కలెక్టరరాజై ఇష్టము వచ్చినట్లు నిధిచేసి వచ్చినిరి పరిశ్రమలో సంబంధించిన వారిని సంప్రదింద సంతివరకు కేంద్ర సెన్సార్ బోర్డుకూడ ఈ విషయములో ఏమీ చేయలేదనిరి

ప్రభుత్వసహాయ సహకారము లేనిదే ఈ సమస్యలు తీరవు శాసనసభలోనూ మ్యూనిసిపలు సంఘములు మొదలగువానిలో పరిశ్రమకు ప్రాధాన్యము ఇస్తే ఇది లభించునని శ్రీ రెడ్డిఅనిరి

శ్రీ ఎ రామయ్య, యం ఆర్ విఠల్ ఉపాధ్యాయులుగనూ, శ్రీ పటేల్ ప్రజరుగనూ, శ్రీ టి వి సుందరం, పి వి కృష్ణయ్య కార్యదర్శులుగ ఎన్నకోబడిరి శ్రీయుతులు కె ఆర్ యం పటేలు, ఇ. ఆర్ గోవిందన్ ప్రభృతులు 15 గురు కార్యవర్గ సభ్యులుగ ఎన్నికయిరి

చిత్రాటాకీస్

నిర్వహణకు రిసీవర్ నియామకం

చెన్నపట్నం, జూన్ 27 లైసెన్సు అయిపోయిన కారణముగా మే 28 వ తేదీనండి ప్రదర్శనములు ఆగిపోయిన చిత్రాటాకీసుకు పోలీసు కమిషనరు నుండి కొత్త లైసెన్సు పొంది సినిమాను నిర్వహించుటకు హైకోర్టు న్యాయమూర్తి బషీర్ అహ్మద్ సయ్యద్ గారు ఒక దరఖాస్తు సందర్భమున సి ఏ మహ్మద్ ఇబ్రహీము అడ్వకేటు గారిని రిసీవరుగా నియమిస్తూ ఉత్తరవు చేసిరి

కేవల్చంద్ దాగా అను పిటిషనుదారుడు ప్రతివాదులైన శ్రీ కే విశ్వనాథం శ్రీ గుప్తా సోదరులపై తనకు రావలసిన భాకీ మొత్తము క్రింద జూన్ 10 వ తేదీ చెల్లించవలసిన వాయిదా సొమ్ము రూ 2000 ప్రతివాదులు చెల్లించకపోయినందుకు చిత్రాటాకీస్‌కు రిసీవరును నియమించవలెనని దరఖాస్తు దాఖలు చేసిరి పోలీసు కమిషనరు వారు ముగ్గురు కలిసి లైసెన్సుకు దరఖాస్తు పెట్టుటంచేతప్ప సినిమాటలైసెన్సు ఇవ్వటానికి సాధ్యపడదని చెప్పిన కారణము వల్లను వారి ముగ్గురిమధ్య ఒకరికొకరికి ఏకీభావం లేకుండే కారణమువల్లను సినిమానిర్వహణకు రిసీవరు నియామకం జరుగుట అవసరమేనని ప్రతివాదులుకూడా బాంధించిరి అందుపైని న్యాయమూర్తి బషీర్ అహ్మద్ సయ్యిద్ గారు చిత్రాటాకీస్ నిర్వహణకు సి ఏ. మహ్మద్ ఇబ్రాహీము అడ్వకేటుగారిని కోర్టు తరపున రిసీవరుగాను సినిమా వ్యాపార విషయములలో ఆతనికి తోడ్పడుటకు శ్రీ కే విశ్వనాథం గారిని జాయింట్ రిసీవరుగను నియమించుచూ ఉత్తరవుచేసిరి ఈ రిసీవర్లు సాధ్యమైనంతత్వరలో పోలీసు కమిషనరు నుండి సినిమా నిర్వహణకై లైసెన్సు పొంది ప్రదర్శనములను జరుపుతూ వ్యాపారము సాగించవలెననికూడా ఉత్తరవులో తెలుపబడెను

'పల్లెటూరిపిల్ల' పై పిర్యాదులు

మంత్రులకు ప్రత్యేక ప్రదర్శనం

చెన్నపట్నం, జూన్ 27 శోభనాచల ఎక్సర్స్ & బి ఎ సుబ్బారావు కలసి తీసిన 'పల్లెటూరిపిల్ల' చిత్రాన్ని మీర్జాపురం జమీందారు వారు నేడు మంత్రులకు ప్రత్యేకంగా చూపించారనీ, పెరుమాళ్ స్వామిరెడ్డి మాధవమీనన్ భక్తవత్సలంగార్లు ప్రదర్శనానికి హాజరైనారనీ తెలిసింది గుంటూరు జిల్లా కలెక్టరుగారు ఈ చిత్రాన్ని పునః పరిశీలించవలసిన కారణం కలదని ప్రభుత్వానికి వ్రాసినట్లు కూడా తెలిసింది

శాసనసభ్యుల అధికారములనిర్ణయం

మదరాసు, జూన్ 27 శాసనసభ్యుల అధికారము నిర్ణయించు బిల్లుముసాయిదాను తయారుచేయుటకు స్పీకర్ల సమావేశములో నియమించిన అధికారనిర్ణయ సంఘము జూలై 13 న బొంబాయిలో సమావేశమయ్యెదరు

కమిటీ సభ్యుడుస్పీకరు జె శివషణ్ముగంపిళ్ళై జూలై 11 వ బయలుదేరి బొంబాయి వెళ్లెదరు శాసనసభ కార్యదర్శి శ్రీ రాఘవవర్మ కూడ హాజరవనచ్చును

స్పీకరు శ్రీ శివషణ్ముగం పిళ్లై ఆగస్టు 21 నుండి 23 వరకు ఢిల్లీలోజరుగు సమావేశమునకు కూడ వెళ్లెదరు.

శరణార్థులఆస్తిపై ఢిల్లీలో సంప్రతింపులు

ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 27 శరణార్థుల ఆస్తి విషయంలో ఇక్కడ ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల మధ్య ప్రారంభమైన సంప్రతింపులు నాలుగు గంటలసేపు జరిగాయి ఇవి రేపుకూడా జరుగుతాయి ఈ సంప్రతింపులు సౌమనస్య వాతావరణంలో జరిగాయనీ, వీటిలో శరణార్థులకు సంబంధించిన చరస్తి రాస్తులను గురించి క్రమంగా చర్చించారనీ తెలుస్తున్నది శరణార్థుల ప్రతినిధులు పునరావాసమంత్రి అజిల్ ప్రసాద్ జైన్‌తో కలుసుకుని తమ దృక్పథం వారికి విన్నవించారు

ఈ విషయంలో ఉభయ ప్రభుత్వాలకు మధ్యన ఒడంబడిక జరగాలనీ, ఇండియా పాకిస్థాన్‌లలోని శరణార్థుల ఆస్తికి ఖరీగు కట్టాలనీ శరణార్థులకు తగిన పట్టపరిహారం ఇవ్వాలనీ, చరాస్తులను విక్రయించడానికి తగిన అవకాశాలు కలిగించాలనీ శరణార్థుల ప్రతినిధులు కోరారని తెలుస్తున్నది

ఈ సమావేశంలో ఇండియా తరపున రవాణామంత్రి గోపాలస్వామి అయ్యంగారు అజిల్ ప్రసాద్, జైన్‌దయాళ్ త్యాగి ప్రభృతులు హాజరైనారు

పాకిస్థాన్ తరపున పాకిస్థాన్ జాతీయ మంత్రి క్వాజా షాబుద్దీన్ మహ్మదాలీ, యస్ జి ఖాన్ ప్రభృతులు హాజరైనారు

తూర్పుబెంగాలు విచారణ సంఘ తొలిసమావేశం

ఢాకా, జూన్ 27: నిన్న నిక్కడ తూర్పు బెంగాలు విచారణ సంఘం తొలిసమావేశం జరిగింది న్యాయమూర్తి అమీరుద్దీన్ అహమ్మద్ అగ్రాసనత వహించాడు రాగల సమావేశం అనుసరించే విధానాన్ని ఆయన వివరించిన అనంతరం మనోరంజన్‌ధర్ ఎం ఎల్ ఏ వాబ్మూలాలు దాఖలుచేసే గడువు పొడిగించరలసిందనీ, ఈ గడువు జూను 20 నుంచి జులై 5కు పొడిగించిన విషయం సరిగా ప్రచారం కాలేదనీ అన్నాడు.

జులై 3వ జరిగే సమావేశంలో ఈ విషయం నిర్ణయించ వచ్చుననీ, గడువు పొడిగించబడక పోవచ్చుననీ ఒక వేళ పొడిగించినా 2, లేక 3 వారాలు మించి పొడిగించబడదనీ అధ్యక్షుడన్నాడు. అ మాత్రం పొడిగింపు చాలునుగాని, పశ్చిమ బెంగాలు ప్రతినిధులలో విచారణ సంఘ సమావేశాలను గురించి ప్రచారం జరగాలని ధర్ అన్నాడు.

సమావేశ వార్తలనుగురించి పత్రికలు ప్రచురించవచ్చును గాని వాటిపై వ్యాఖ్యానించరాదని అధ్యక్షుడు తెలిపాడు.

తూర్పు బెంగాలు వదలిపెట్టి వెళ్ళిన బాధితులు విచారణ సంఘం ఎదుట సాక్ష్యమివ్వడానికి అవకాశాలు కలిగించబడతావా అని ధర్ అడగగా, సాక్ష్యం ఇవ్వగోరిన వారు ఇవ్వవచ్చుననీ, సమనలు మాత్రం పంపబడనీ అవసరమైతే రాష్ట్రాంతరాలలోని వారు వచ్చి సాక్ష్యం ఇవ్వడానికి గాను గడువు పొడిగించవచ్చుననీ అధ్యక్షుడు చెప్పాడు.

మరొక ప్రశ్నకు సమాధానంగా అధ్యక్షుడు విచారణ సంఘం తూర్పు బెంగాలు వెలుపల సమావేశం కావడమూ, కాకపోవడమూ ప్రభుత్వాలపై ఆధారపడి ఉంటుందన్నాడు

జులై 3వ ఢాకాలోనే సమావేశం జరుగుతుంది

మనోరంజన్‌ధర్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు ఈ విచారణకు తగినంత ప్రాముఖ్యం ఇవ్వాలనీ, సాధ్యమైనంత సాక్ష్యం త్వరలో అందజేయాలనీ అన్నాడు

డాక్టర్ ఎ సి ఘోష్ శంకర్‌రావ్ దేవ్‌ల సభలో గల్లంతు

మాలా, జూన్ 27 ఇక్కడికి డా॥ పి సి ఘోష్ శంకరరావ్ దేవ్‌లు వచ్చిన సందర్భంలో వారి సన్మానం కోసం ఏర్పాటు చేసిన సభలో గల్లంతు బయలు దేరడంవల్ల దానిని నిలిపివెయ్యవలసి వచ్చింది

డా॥ ఘోష్ కొంతమంది గ్రామ ముఖులు కలిసి యెంత ప్రార్థించినా తాను సభ్యులలో గల్లంతు తగ్గలేదు డా॥ ఘోష్ సభలో యెంతమంది ఉపన్యాసం వినడానికి సిద్ధంగా ఉన్నారని అడిగారు సభలో చాలామంది దీనికి అనకూలంగా సమాధానంచెప్పారు ఆపైన మళ్ళీ ఘోషు మాట్లాడబోయే పరికి మళ్ళీ గల్లంతు ప్రారంభం అయింది ఆఖరుకు శంకరరావ్ దేవ్ కూడా మాట్లాడబోయారు కాని ఆయన ఉపన్యాసంలో కూడా బాగా గల్లంతు జరిగింది ఆపైన ఇకచేసేది ఏమీలేక సభచెయ్యడమే మానివేశారు

ఢిల్లీలో దాక్షిణాత్య బాలిక హత్య

న్యూఢిల్లీ, జూన్ 27 నిన్న 15 ఏండ్ల దాక్షిణాత్య బాలిక యొకతె స్నానమునకై యమునానదికి వడిచి వెళ్లుచుండగా ఒకడు ఆమెపైబడి హత్యగావించెను ఈ హత్యగావించినది ఒక టాంగావాలా యని చెప్పుచున్నారు (గుర్రపుబండి తోలువాడు) నదివైపు సైకిల్‌మీద వెళ్లుచున్న ఒకడు ఈ ఘోరమును చూచి హంతకుని పట్టుకొను ప్రయత్నమున కత్తిపోటులతో తీవ్రముగా గాయపడెను ఆతని ఆసుపత్రిలో చేర్చిరి ఆ ప్రాంత ప్రజలువచ్చి హంతకుడని చెప్పబడుచున్న యతని పెట్టుకొనిరి పోలీసులుఆతన్ని అరెస్టుచేసిరి

మద్రాసులో కర్ణాటక సంగీత పరిషత్తు

కేంద్రమద్రాస్ ప్రభుత్వాల నిశ్చయం

న్యూఢిల్లీ, జూన్ 26 కేంద్రమద్రాసు ప్రభుత్వాలు కలిసి మద్రాసులో కర్ణాటక సంగీత పరిషత్తు ఏర్పరచాలని నిశ్చయించాయని తెలుస్తున్నది ఈ పరిషత్తులో కర్ణాటక సంగీతాన్ని ప్రోత్సహించి కర్ణాటకసంగీతంలో పరిశోధిస్తారని తెలుస్తున్నది

ఈ పరిషత్తులో కేంద్రమద్రాసు ప్రభుత్వ ప్రతినిధులు, విశ్వవిద్యాలయ ప్రతినిధులు నుందలైనవారు సభ్యులుగా ఉంటారని తెలుస్తున్నది

రావు ఫాధర్ కార్టీ మరణము

సుప్రసిద్ధ ఆర్థికశాస్త్ర ఆచార్యుడు

ట్రిచీ, జూన్ 27 సెంట్ జోసెఫ్సు కళాశాల ఆర్థికశాస్త్ర ఆచార్యుడు రావు ఫాధర్ కార్టీ నేటి సాయంకాలము కారులో కొడైకెనాలుకు వెళ్లుచు మరణించిరి ఆయన కళేబరము యిచ్చటికి తీసికొనిరాబడింది అంత్యక్రియలు రేపు ఉదయము జరుగును ఆతని వయస్సు 74. కొంతకాలము ఆయన కళాశాల 'రెక్టర్'గా నుండెను మద్రాసు విశ్వవిద్యాలయ సెనేటులోను, సిండికేటులోను ఆయన చాలాకాలము సభ్యుడుగా నుండెను

ట్రాక్టర్ల సహాయంతో అధికాహారోత్పత్తి

వ్యాపార ప్రముఖులతో మున్షీగారి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 27 అధికాహారోత్పత్తి నిమిత్తం ట్రాక్టర్లు మొదలైన యాంత్రిక వ్యవసాయక పరికరాలను విరివిగా ఉపయోగించ వలసిన అవసరాన్నిగూర్చి పద్ధతులను గూర్చి ట్రాక్టర్లవర్తకుల సమావేశంలో చర్చలు జరిగాయి.

భారతకేంద్ర వ్యవసాయశాఖ వారు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసారు శ్రీ మున్షీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

భారతదేశంలో యంత్ర సహాయంతో వ్యవసాయం ఇతోధికంగా జరగాలనేటే ఈ వర్తకులు రైతులను పోత్సహించడం మీద ఆధారపడివుందని, ఆర్టేలాభాలతోసం తాపత్రయ పడకుండా ఈ వ్యాపారం సాగించవలసివుంటుందని శ్రీ మున్షీ చెప్పారు

వర్తకులు తామా విషయంలో ప్రభుత్వాన్ని బలపరచగలమని, యంత్రాలకు, ఇతర చిల్లరపనిముట్లకు త్వరగా దిగుమతి లైసెన్సులు దొరికేవిసులుబాటు కల్గించడం ప్రభుత్వం బాధ్యత అని మున్షీకి విన్నవించుకున్నారు

బుట్టాయగూడెంలో దొంగనోట్లు తయారీ

అరెస్టయినవారి పేర్లు

తాడేపల్లిగూడెం, జూన్ 27 బుట్టాయగూడెంలో దొంగనోట్లు తయారీసందర్భంలో పోలీసువారు పెరుమళ్ళ రామయ్య నరహరశెట్టి మీరయ్య, శేనా సత్యనారాయణ, యస్ వెంకటేశం, నరహరశెట్టి కృష్ణమూర్తి గార్లను అరెస్టుచేశారు నరహరశెట్టి వీరరాఘవులు దొరకకుండా పారిపోయినట్లు తెలిసింది వలభై వేలకుపైగా ఎంటుచేసి 10 రూపాయల దొంగనోట్లన, ఎంటు బ్లాకులను పోలీసువారు స్వాధీనము చేసుకొన్నట్లు తెలిసింది. (స్వ వి)

శ్రీ హాలాహార్వి సీతారామరెడ్డి

మదరాసు జూన్ 28 రివెన్యూమంత్రి శ్రీ సీతారామరెడ్డి కుర్తాళంనుండి 30 తేదీన మదరాసు వచ్చెదరు

అమెరికా యుద్ధ చర్యలపై మెక్‌ఆర్థర్ అధ్వర్యం

1-వ పేజీ తరువాయి

ఫైటర్ విమానదళం ఒకటి, తేలికబాంబర్ దళాలు రెండూ, రవాణా విమానదళం ఒకటి వున్నవి

మెకార్థర్‌కు అదనపు నౌకాబలం

వాషింగ్టన్, జూన్ 27 అమెరికా మాజీ పసిఫిక్ నౌకాదళంలోని 285 నౌకల్లో చూడింట రెండువంతులు అంటే దాదాపు 190 నౌకలు పశ్చిమ పసిఫిక్‌లో వినియోగార్థం మెకార్థర్‌కు అదనంగా పంపబడతవని తెలుస్తున్నది దూరప్రాచ్యంలో ఉన్న అమెరికన్ బాంబర్లు కొరియాలో కమ్యూనిస్టు సైన్యాలపై ఈ వేళనే దాడి ఉపక్రమిస్తాయని అనుకుంటున్నారు

మకార్థరు బలాలు

లండను, జూను 28 కమ్యూనిస్టుదాడిని దక్షిణ కొరియా ఎదుర్కొనడానికి గాను సహాయం చేయదగినంత నౌకావిమానబలం జనరలు మకార్థర్‌గ వద్ద సిద్ధంగా ఉన్నదని ఇక్కడి అమెరికన్లు లంటున్నారు

తూర్పుసైనా సముద్రంలో "వాలీఫోర్జి" అనే ప్రపండవిమానవాహక నౌకఉన్నది దానిమీద "పాంథర్" జెట్ యుద్ధవిమానదళాలు రెండున్నవి పెసిఫికు సముద్రంలో ఇటువంటి విమానవాహక నౌకలు మరి మూడున్నవి జెట్ విమానాలకు రాకెట్లూ ఫిరంగులూ అమర్చబడి ఉన్నవి

పెసిఫికులో అమెరికాకు 45 లేక 50 డిస్ట్రాయర్లూ, క్రూయిజర్లూ, సబ్మరీనులూ ఇతరనౌకలూ ఉన్నవి కొరియా సమీపాన జపానుసముద్రంలో ఒక క్రూయిజరూ నాలుగు డిస్ట్రాయర్లూ, 27 ఫ్రిగేట్లూ మొదలైనవి అమెరికా వున్నవి

దూరప్రాచ్యంలో, ముఖ్యంగా జపానులో, 1,20,000 మంది అమెరికను సైనికులున్నారు

ప్రస్తుతం ఉత్తరకొరియను బలాలకు విరుద్ధంగా 400 యుద్ధవిమానాలు (ఇందులో కొన్ని జెట్ విమానాలు), 88 నూవర్‌ఫోర్ట్ బాంబర్లు, 32 బి-26 బాంబర్లు, 72 రవాణా విమానాలు పనిచేస్తున్నవి "వాలీఫోర్జి" విమానవాహక నౌక బరువు 27 000 టన్నులు దానిపై 100 విమానాలున్నవి (గ్లోబ్)

అమెరికా తీర్మానానికి బ్రిటన్ మద్దత్తు

(1-వ పేజీ తరువాయి)

చెందిన స్త్రీలూ, పిల్లలూ జూను 26నసేవూల్ వదలి ఇంచోన్ వెళ్లారనీ, అక్కడినుండి సముద్రం మీదుగా తమతమ దేశాలకు వెళ్లుతున్నారనీ ఆట్లీ తెలిపాడు

సభ్యుల ప్రశ్నల కోయన సమాధానాలు చెప్పలేదు దీనివిషయమై చర్చ అనంతరం జరగవచ్చునని చర్చిల్ సూచించాడు

ప్రధాని ఆట్లీ కొరియా సమస్యను గురించి చర్చిలుతోనూ, ఆంథోనీ ఈడెన్‌తోనూ నేడు పార్లమెంటులో సంప్రతించినట్లు తెలుస్తున్నది

సర్ ఓవెన్ డిక్సన్ పండిత నెహ్రూను సందర్శించే సూచన

శ్రీనగర్ జూన్ 27 వాతావరణం తిన్నగా ఉండకపోవడంవల్ల నిన్న శ్రీనగర్‌లో ఉండిపోయిన సర్ ఓవెన్ డిక్సన్ ఈ వేళ లేకువల్లి అక్కడ నాలుగు గంటలసేపు వున్నారు.

తేదర్శనంతో సర్ ఓవెన్ డిక్సన్ జమ్మూ కాశ్మీర్ సంచారంపూర్తి కానందనీ, వివాద ప్రాంతాల సంచారం పూర్తి అయినట్లే భావించవచ్చుననీ పి టి ఐ విలేఖరి భావిస్తున్నాడు

పండిత నెహ్రూ తిరిగి ఢిల్లీకి వచ్చి వేళారు అందుచేత సర్ ఓవెన్ ఢిల్లీకివచ్చి పండిత నెహ్రూతో సంప్రతించగలరనీ, తద్వారా తమ మధ్యవర్తిత్వం ప్రారంభించగలరనీ తెలుస్తున్నది

ఢిల్లీలో సంప్రతింపులు జరిపిన తరువాత డిక్సన్ కరాచీవల్లి పాకిస్థాన్ ప్రధానమంత్రితో సంప్రతింపులు జరుపుతారు పాకిస్థాన్ ప్రధానమంత్రి జూలై మొదటి వారంలో కరాచీకి తిరిగివస్తారు.

సర్ ఓవెన్ డిక్సన్ ఢిల్లీ పాకిస్థాన్ చర్చలు జరిపిన తరవాత త్వరలోనే ఒక త్రిపక్ష సమావేశం జరపగలరని తెలుస్తున్నది.

వచ్చే సమావేశంలో సర్ ఓవెన్ డిక్సన్ జమ్మూ కాశ్మీర్‌లలో సైన్యోద్వాసనకై ప్రయత్నించగలరని అనుకుంటున్నారు

సర్ ఓవెన్‌కు సైనిక సలహాదారుగా నియమితులైన జనరల్ సీ హాడ్జెస్ సైన్యోద్వాసన సంప్రతింపులలో పాల్గొంటారు.

నమ్మకమైనది!

అన్ని విధాల పరిస్థితులలోను అన్ని టిని విరోధి తుమ తప్పనిది విశ్వాసము

శ్రేష్ఠత అద్వితీయమగు మన్నికకు బట్టిన మగు పెమురు పరిమాణము

size 10½
Ref No. 1063
Rolled Gold 20 microns
stainless steelback
17 jewels centre second
ALL PROOF Rs. 240/

Trust Awco It's Tested

ASK FOR DETAILED CATALOGUE
ASSOCIATED WATCH CO, LTD
P O Box No 3157 BOMBAY

8 RAF K

ఎం ఎస్ ఎం అండ్ ఎస్ ఐ రైల్వేలు.

ప్రయాణీకుల బండ్ల తరగతులలో పేర్ల మార్పు.

1950-వ సం॥ జూలై 1-వ తేదీనండి ప్రయాణీకుల బండ్లలో నాలుగు తరగతులుండును అవి మొదటి తరగతి రెండవ తరగతి, యింటర్మీడియేట్ తరగతి, మూడవ తరగతి అని పిలువబడును మొదటి రెండు తరగతులలో పండుకొనుటకు రిజర్వు చేసుకొనవచ్చిన సౌకర్యము వుండును మిగిలిన రెండు తరగతులలో కూర్చొనుటకు మాత్రమే వసతి వుండును వాటి చార్జీలు, లగేజియొక్క ఉచితపు అలవన్సు దిగువ విధముగా నుండును

			చార్జీ	టిక్కెటు 1-కి లగేజి ఉచితపు అలవెన్సు
* ఎయిర్-కండిషన్		మైలు 1-కి 80 మైలు		60 కేజ్లు
మొదటి తరగతి		,	24 ,,	60 ,,
రెండవ తరగతి		,,	14 ,,	40 ,,
ఇంటర్మీడియేట్ తరగతి	(పెయిలు)	,	9 ,,	30 ,,
,	(ఆర్డినరి)	,,	7½ ,,	
మూడవ తరగతి	(పెయిలు)	,,	5 ,,	25 ,,
,	(ఆర్డినరి)	,,	4 ,,	

* ఎయిర్-కండిషన్ వసతి, ఎం ఎస్ ఎం రైల్వేమీద నిర్దిష్టమైన రోజులలో మద్రాస